విలేఖరులు కావలెను
నర్సీపట్నం, కొయ్యూరు,
కేడీపేట, గొలుగొండ,
చింతపల్లి, రావికమతం,
మాకవరపాలెం, తాళ్లపాలెం.
సెల్: 9393949345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై మమ్మల్ని
సంప్రదించండి
6303988189

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 252 విశాఖపట్నం, 26 జూలై 2022 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00
Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

## 15వ రాష్ట్రపతిగా ముర్ము ప్రమాణం




**న్యూఢిల్లీ:** పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో 15వ రాష్ట్రపతిగా రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఈ కార్యక్రమం పూర్తయింది. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. హిందీలో..దైవసాక్షిగా ప్రమాణం చేశారు. అనంతరం పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి పేద, గిరిజన మహిళ సాధించిన విజయంగా అభివర్ణించారు.

ఈ కార్యక్రమానికి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత్రి సోనియా గాంధీ, ఇతర కేంద్ర మంత్రులు హాజరయ్యారు. తెలంగాణ గవర్నర్, పుదుచ్చేరి ఇన్‌ఛార్జ్ లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏపీలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ తరఫున పార్లమెంటరీ పార్టీ అధినేత, రాజ్యసభ సభ్యుడు వీ విజయసాయి రెడ్డి, లోక్‌సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి.. ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మహారాష్ట్ర, ఒడిశా, హర్యానా, బిహార్ ముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే, నవీన్ పట్నాయక్, మనోహర్ లాల్ ఖట్టర్, నితీష్ కుమార్ ఇందులో పాల్గొన్నారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, కొందరు మంత్రులు హాజరయ్యారు.

ప్రమాణ స్వీకారం ముగిసిన వెంటనే ద్రౌపది ముర్ము పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. తన లక్ష్యాలను వివరించారు. కోట్లాది మంది ప్రజల, స్వాతంత్ర్య సమరయోధుల మనోభావాలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లాల్సి ఉందని, ఈ దిశగా తాను ప్రయత్నం చేస్తానని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత జన్మించి, అత్యున్నత పదవిని అందుకున్న మొట్టమొదటి రాష్ట్రపతిగా గుర్తింపు పొందానని చెప్పారు.

రాష్ట్రపతి పదవికి అర్హురాలిగా తనను ఎన్నుకొన్న వారందరికీ ద్రౌపది ముర్ము ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవిని సాధించడాన్ని తన లక్ష్యానికి చేరుకున్నట్లుగా భావించట్లేదని వ్యాఖ్యానించారు. ఈ ఘనతకు తనకు దక్కినట్టు కాదని, దేశంలోని ప్రతి నిరుపేదకు, ప్రతి గిరిజన మహిళ సాధించిన అత్యద్భుత విజయంగా

(మిగతా 2లో)

## మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెరగాలి: సీఎం



**తాడేపల్లి:** రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూరుస్తున్న శాఖలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఎక్సైజ్, రెవెన్యూ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, భూగర్భ గనులు, అటవీ పర్యావరణశాఖ అధికారులతో సమీక్ష జరిపారు. సీఎంకు అధికారులు వివరాలు అందించారు. పన్నుల వసూళ్లలో పారదర్శకత, పన్నుల విభాగంలో నాణ్యమైన సేవలకు ఉద్దేశించిన పలు నిర్ణయాల అమలుపై సీఎం సమీక్షించారు. పన్నుల విభాగంలో డేటా అనలిటిక్స్ సెంటర్ బలోపేతానికి మరిన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వివరించారు.

మరింత పారదర్శకత, జవాబుదారీతనం, సమర్థత పెంచి న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం లేకుండా, ఆదాయాలు నిలిచిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలన్న సీఎం. పన్ను చెల్లింపుదారుల ఫిర్యాదులు, అభ్యంతరాలను ఎప్పటికప్పుడు పరిష్కరించి రాబడులు ఎప్పటికప్పుడు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం. తప్పుడు బిల్లులు లేకుండా, పన్ను ఎగవేతలకు ఆస్కారం లేకుండా మంచి విధానాలను రూపొందించుకోవాలన్న సీఎం. ప్రస్తుతం ఉన్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకోవాలన్న సీఎం

**ఎక్సైజ్ శాఖపైనా సీఎం సమీక్ష**

అక్రమ మద్యం తయారీ, రవాణాలను నిరోధించాలన్న సీఎం. బెల్టుషాపులు, గ్రామాల్లో అక్రమ మద్యం నిరోధంలో మహిళా పోలీసులది కీలకపాత్ర. దీనిపై గ్రామ సచివాలయంలో మహిళా పోలీసుకు సంబంధించి ఒక ఎస్‌ఓపీ రూపొందించాలి. అక్రమ మద్యం తయారీ, అమ్మకాలకు సంబంధించి క్రమం తప్పకుండా వారి నుంచి నివేదికలు తీసుకోవాలన్న సీఎం.

**సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపైనా సమీక్ష**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్న సీఎం. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్న అధికారులు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, ఎమ్మార్వో, ఎండీఓ, ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాలతో పాటు అవినీతి జరగడానికి అవకాశం ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై మరింత ఫోకస్ పెట్టాలన్న సీఎం. 14400 ఏసీబీ నెంబరుతో పోస్టర్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశం. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో స్పష్టంగా కనిపించేలా ఈ నెంబరుపోస్టర్‌ను డిస్‌ప్లే చేయాలని ఆదేశం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా ఈ నెంబరు డిస్‌ప్లే చేయాలి. పటిష్టమైన చర్యలు ద్వారానే అవినీతిని రూపుమాపగలుగుతామన్న సీఎం. 14400 ఫోన్ కాల్స్‌ను రిసీవ్ చేసుకోవడంతో పాటు వాటికి సంబంధించిన యాక్షన్ టేకెన్ రిపోర్టుపై కూడా పక్కాగా ఉండాలన్న సీఎం. గ్రామ సచివాలయంలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఏయే సేవలు అందుబాటులో ఉంటాయన్నది పోస్టర్ల రూపంలో డిస్‌ప్లే చేయాలన్న సీఎం. రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు అర్థమయ్యేలా పోస్టర్ల రూపంలో ప్రదర్శించాలన్న సీఎం. అప్పుడే ప్రజలు ముందుకు వస్తారన్న సీఎం. 51 గ్రామాల్లోని గ్రామ, వార్డు సచివాలయాల్లో ఇప్పటికే రిజిస్ట్రేషన్లు విజయవంతంగా జరుగుతున్నాయన్న అధికారులు. మరో 650 గ్రామాల్లోని గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ కోసం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశామన్న అధికారులు. వీటికి అదనంగా 2వేల గ్రామాల్లోని గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ కోసం అక్టోబరు2, 2022 నాటికి సిద్ధం చేస్తామన్న అధికారులు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్న సీఎం.

(మిగతా 2లో)

## స్పందన లో వచ్చిన ప్రతి పిటీషన్ సంతృప్తికరంగా పరిష్కరించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్పందనలో వచ్చిన ప్రతి పిటిషన్ ను జిల్లా అధికారులు పరిశీలించి సంతృప్తికరమైన రీతిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున సూచించారు. సోమవారం ఉదయం కలెక్టరు జిల్లా అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల్లో పెండింగులో ఉన్న స్పందన పిటిషన్లపై చర్చిస్తూ పెండెన్సీకి గల కారణాలను ప్రశ్నించారు. జగనన్న తోడు కార్యక్రమం అమలుపై చర్చించారు. సచివాలయాలలో బయోమెట్రిక్ అటెండెన్స్ విషయంలో జోనల్ కమిషనర్లు, ఎంపిడిఒలు దృష్టి సారించాలన్నారు. శత శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. సచివాలయాల ఉద్యోగుల ప్రొబేషన్ డిక్లరేషన్ ఎక్కడైనా మిగిలిపోతే వివరాలు సమర్పించాలన్నారు.

**మిలియన్ మొక్కలు:** ఈ నెలాఖరు నాటికి ఒక మిలియన్ మొక్కలను నాటడం కార్యక్రమంలో ఇప్పటి వరకు 50 శాతం లక్ష్యం చేరుకున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా శాఖల వారిగా లక్ష్యాలపై చర్చించారు. వివిధ శాఖల అధికారులు వారికి సూచించిన లక్ష్యాల మేరకు మొక్కలను ప్రణాళిక ప్రకారం నాటడం పూర్తి గావించాలన్నారు.

డా. విజయలక్ష్మి ,డిఎంఅండ్ హెచ్ఒ మాట్లాడుతూ ఆజాది కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా 18 -59 సంవత్సరముల మధ్య గల వయస్కులందరికీ ఉచితంగా బూస్టర్ డోస్ కోవిడ్ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి వారంలో సోమవారం, శుక్రవారం రెండు రోజులు ప్రతి పి.హెచ్.సి, సి.హెచ్.సి,

(మిగతా 2లో)

## ప్రాధాన్యతా భవన నిర్మాణాల పురోగతిలో అధికారుల పని తీరు మారాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రాధాన్యతా భవన నిర్మాణాల పురోగతి లో అధికారుల పని తీరు మారాలని, పంచాయతీ రాజ్ శాఖ ఇంజినీర్లు నిర్దిష్ట ప్రణాళిక తో ముందుకు సాగాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నాడు-నేడు భవనాలు, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు , డిజిటల్ లైబ్రరీలు, డా.వై.ఎస్.ఆర్ హెల్త్ క్లినిక్ ల పురోగతి కి సంబంధించి సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లో సమావేశ మందిరం నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎం.పి.డి ఓ లు, డి.ఈలు , ఏ.ఈ.లతో సమీక్ష నిర్వహించారు.

ఈ సంధర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాల పురోగతి కి సంబందించి అధికారులు పని తీరును మార్చుకొని నిర్దేశించిన వారపు లక్ష్యాలను పూర్తి చేయాలని, ఒక నిర్దిష్ట ప్రణాళిక తో ముందుకు వెళ్ళడం ద్వారా పనులు త్వరితగతిన

(మిగతా 2లో)

## ఏపీలో సహజ వాయువు నిక్షేపాలు అపారం

**న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్‌లో సహజవాయువు నిక్షేపాలు అపారంగా ఉన్నాయని పెట్రోలియం శాఖ సహాయ మంత్రి శ్రీ రామేశ్వర్ తేలి తెలిపారు. రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో వెలికితీయవలసిన సహజ వాయువు నిక్షేపాలు 27 బిలియన్ క్యూబిక్ మీటర్ల వరకు ఉండవచ్చునని అంచనా వేసినట్లు చెప్పారు. దేశీయంగా సహజ వాయువు వెలికితీతను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

దేశంలో సహజ వాయువు ఉత్పత్తిని గణనీయమైన రీతిలో పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన అనేక సంస్కరణల గురించి మంత్రి వివరించారు. దేశీయంగా ఉత్పత్తి అయ్యే సహజ వాయువు ధరలను నిర్ధారించేందుకు 2014లో ప్రభుత్వం నూతన మార్గదర్శకాలను ప్రకటించింది. హై ప్రెజర్-హై టెంపరేచర్ కలిగిన ప్రాంతాలు, అత్యంత లోతైన జలాల నుంచి వెలికి తీసే గ్యాస్ ధరలను ఒక పరిమితి దాటకుండా ఆపరేటర్లే నిర్ధారించుకునే స్వేచ్ఛను ప్రభుత్వం కల్పించినట్లు ఆయన చెప్పారు.

అలాగే ఉత్పత్తి చేసిన సహజ వాయువును మార్కెట్ చేసుకునే స్వేచ్ఛ కూడా కల్పించినట్లు తెలిపారు. కోల్ బెడ్ నుంచి ఉత్పత్తి చేసే మీథేన్ వాయువు ధరల నిర్ణయం, మార్కెటింగ్‌కు ప్రభుత్వం ఇదే విధమైన స్వేచ్ఛ కల్పించింది. అలాగే నిర్దేశిత లక్ష్యం కంటే అధికంగా గ్యాస్‌ను వెలికి తీసే ఆపరేటర్లకు ప్రోత్సాహకం కింద 10 శాతం వరకు రాయల్టీ మినహాయింపు కల్పించింది. పెట్రోలియం, గ్యాస్ వెలికితీసే రాష్ట్రాలకు చెల్లించే రాయల్టీని కేంద్ర ప్రభుత్వం సవరించే ప్రతిపాదన ఏదైనా ఉందా అన్న ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ప్రస్తుతానికి రాయల్టీని సవరించే ప్రతిపాదన ఏదీ లేదని తెలిపారు. 2003లో ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని అనుసరించి విలువను బట్టే రాయల్టీని నిర్ధారిస్తున్నట్లు మంత్రి తెలిపారు. క్రూడాయిల్, గ్యాస్‌పై రాష్ట్రాలకు చెల్లించే రాయల్టీని 2004లో సవరించినట్లు చెప్పారు.

## 21వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర అభివృద్ధి ధ్యేయంగా ప్రతి వార్డును అభివృద్ధి పరుస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. సోమవారం ఆమె 3వ జోన్, 21వ వార్డు పరిధిలోని చిన్న వాల్తేర్ విద్యానగర్ కాలనీ, రెల్లివీధి తదితర ప్రాంతాలలో రూ.119.57 లక్షల వ్యయంతో బిటి రోడ్లు నిర్మాణానికి ఎంఎల్ సి వంశీకృష్ణ యాదవ్, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్రమాని విజయనిర్మలతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ నగరంపై ఉన్న అభిమానంతో ఒక వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని, నగరానికి పర్యాటక పరంగా భారీ ఎత్తున నిధులు కేటాయించడం జరిగిందని, తద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. నేడు కార్పొరేషన్ నిధులతో వార్డులో రూ.119.57 లక్షల వ్యయంతో పలు చోట్ల బిటి రోడ్లు నిర్మాణానికి శంఖుస్థాపన చేశామన్నారు. పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఎమ్మెల్సీ వార్డులోని సమస్యలను మా దృష్టిలో తీసుకొచ్చారని, ఇంకా వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయవలసి ఉందని, వాటికి కూడా ప్రతిపాదనలు సిద్ధం చేసి వార్డుని ఒక మోడల్ వార్డుగా అభివృద్ధి పరుస్తామని తెలిపారు. మన నగరంలో ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని మనతో పెన వేసుకున్న ప్లాస్టిక్ ను మన నుండి దూరంగా ఉంచాలని, అందుకు కష్టమైనా... కఠినంగా వ్యవహరించి ప్లాస్టిక్ ను విడనాడి, ప్రత్యామ్నాయంగా గుడ్డ, నార సంచులను వాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాసరావు, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది, కార్యదర్శులు, వైఎస్ఆర్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్-ఓటర్ ఐడీ కార్డుల లింకేజీపై సుప్రీంకోర్టు కీలక సూచన



**న్యూఢిల్లీ:** పోలింగ్ సమ యంలో అక్రమాలను అడ్డు కోవడానికి ఉద్దేశించిన ఆధార్-ఓటర్ గుర్తింపు కార్డు లింకేజీ ప్రక్రియపై దేశ అత్యున్నత న్యాయస్థానం తన అభిప్రా యాన్ని వెలువడించింది. ఆధార్ కార్డుతో ఓటర్ ఐడీని అనుసంధానించేలా కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్‌లో తీసుకొచ్చిన చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ ముగించింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా దాఖలు చేసిన పిటీషన్ ఇది.

ఈ చట్టం వల్ల పౌరుల గోప్యత హక్కుకు భంగం వాటిల్లుతోందంటు ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఉభయసభల్లో వెల్లువెత్తిన అభ్యంతరాలను సైతం కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని తన పిటీషన్‌లో పొందుపరిచారు. ఉభయ సభల్లో తనకు ఉన్న బలంతో ఏకపక్షంగా దీన్ని ఆమోదింపజేసుకుందని సుప్రీం కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. కనీసం సెలెక్ట్ కమిటీకి పంపించాలంటూ సభ్యులు చేసిన డిమాండ్‌ను కూడా పట్టించుకోలేదని చెప్పారు.

కీలకమైన ఈ బిల్లును 24 గంటల వ్యవధిలోనే ఆమోదింపజేసు కుందని, ప్రతిపక్ష సభ్యుల గళాన్ని అణచివేసిందంటూ రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా స్పష్టం చేశారు. రాజ్యాంగం ద్వారా ప్రజలకు సంక్రమించిన గోప్యత హక్కును ఉల్లంఘించినట్టేనని అన్నారు. ఈ పిటీషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. ఇవ్వాళ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ ఏఎస్ బొపన్నతో కూడిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం వద్దకు పిటీషన్ విచారణకు వచ్చింది.

దీన్ని పరిశీలించిన అనంతరం సుప్రీంకోర్టు తన అభిప్రాయాన్ని వెల్లడించింది. విచారణను ముందుకు కొనసాగించడానికి ధర్మాసనం నిరాకరించింది. దీనిపై ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. ఎన్నికల సవరణ చట్టంలోని సెక్షన్ 4, 5ల చట్టబద్ధతను సవాలు చేస్తూ ఢిల్లీ హైకోర్టులో పలు ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు ఇప్పటికే విచారణ దశలో ఉన్నాయని గుర్తు చేసింది. ఈ పరిస్థితుల్లో దీన్ని విచారించడం సరైంది కాదని స్పష్టం చేసింది. ఆర్టికల్ 226 ప్రకారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసుకోవడానికి పిటిషనర్‌కు స్వేచ్ఛను ఇస్తున్నామని జస్టిస్ డీవై చంద్రచూడ్ వ్యాఖ్యానించారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## 15వ రాష్ట్రపతిగా ముర్ము ప్రమాణం

భావిస్తున్నానని చెప్పారు. ప్రతి పేద వ్యక్తి కలలు కనడమే కాదు.. దాన్ని సాకారం చేసుకోగలరనే విషయాన్ని తన నామినేషన్ రుజువు చేసిందని ద్రౌపది ముర్ము అన్నారు.

## మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెరగాలి: సీఎం

**అటవీ పర్యావరణ శాఖపైనా సీఎం సమీక్ష**

త్వరలోనే రెడ్ శాండిల్ ఆక్షన్- గ్లోబల్ టెండర్ కోసం కేంద్రం నుంచి అనుమతులు లభించనున్నాయన్న అధికారులు. ప్రస్తుతం అటవీశాఖ ఆధ్వర్యంలో ఉన్న స్టాక్‌ను భద్రపరచడంలో జాగ్రత్తగా వ్యవహరించాలన్న సీఎం. ప్రతి నెలా స్టాక్‌కు సంబంధించిన వివరాలు చెక్ చేసుకుంటూ... వివరాలు నమోదు చేయాలన్న సీఎం. పక్కాగా స్టాక్ వెరిఫికేషన్ చేయాలన్న సీఎం

**అగ్రిగోల్డ్ ఆస్తుల వేలంపైనా సమీక్ష**

గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు రూ.905.57 కోట్ల డబ్బును చెల్లించిందన్న సీఎం. అన్ని రకాల వివాదాలను త్వరితగతిన పరిష్కరించుకుంటూ ముందుకు పోవాలన్న ముఖ్యమంత్రి.

ఈ సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి(ఎక్సైజ్ శాఖ) కె నారాయణస్వామి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ, గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సీఎస్ సమీర్ శర్మ, అటవీ పర్యావరణశాఖ స్పెషల్ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, రెవెన్యూశాఖ (ఎక్సైజ్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్) స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జి సాయి ప్రసాదరావు, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టి కృష్ణబాబు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీష్ కుమార్, ఏపీ జెన్‌కో ఎండీ బి శ్రీధర్, ఆర్థికశాఖ కార్యదర్శి ఎస్ గుల్జార్, ఏపీసీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## స్పందన లో వచ్చిన ప్రతి పిటీషన్ సంతృప్తికరంగా పరిష్కరించాలి

యు.పీ.హెచ్.సి , ఏరియా ఆసుపత్రులనందు సెప్టెంబర్ 30 వ తేదీ వరకు వేయబడునని పేర్కొన్నారు. ప్రజలందరూ వినియోగించు కావాలని కోరారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, డి.ఆర్.ఒ శ్రీనివాస మూర్తి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యతా భవన నిర్మాణాల పురోగతిలో అధికారుల పని తీరు మారాలి

పూర్తి చేయాలని ఆదేశించారు. కోర్టు కేసులు మినహా మిగిలిన అన్ని చోట్ల పనులు జరగాలన్నారు. నాడు - నేడు పనులలో భీమిలి, పెందుర్తి మండలాలలో పనులు బాగా వెనుకబడి ఉన్నాయని పేర్కొన్నారు. జలజీవన్ మిషన్ లో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు కృషి చేయాలన్నారు. వైఎస్సార్ జలకళ, అమృత్ సరోవర్ పనుల స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డిఇఓ చంద్రకళ, పంచాయత్ రాజ్ ఎస్.ఇ, జీవీఎంసీ అధికారులు , తహశిల్దార్ లు , ఎం.పి.డి.ఓ లు సంబంధిత జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## "స్పందన" ఫిర్యాదులతో బాధితులకు సత్వర న్యాయం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకుజిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు గారు "స్పందన" కార్యక్రమాన్ని జూలై 25, సోమవారం నాడు నిర్వహించారు.జిల్లా ఎస్పీ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకొని, సంబంధిత పోలీసుఅధికారులతో ఫోనులో మాట్లాడి, వాటిని పరిష్కరించేందుకు చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "స్పందన" కార్యక్రమంలోభాగంగా జిల్లా ఎస్పీ గారు 9 ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7 దినాల్లో సమస్యలను పరిష్కరించేందుకుచర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను తనకు వెంటనే నివేదించాలని అధికారులను ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి సిఐలు ఎన్. శ్రీనివాసరావు, ఎస్ఐ దినకర్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు జాతీయ అవార్డు

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన దివ్యాంగులు, దివ్యాంగులకు సేవలు అందిస్తున్న సంస్థలకు జాతీయ అవార్డు-2022 ప్రదానం చేయడం జరుగుతుందని విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు యం.కిరణ్ కుమార్ తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రదానము చేయుటకు భారత ప్రభుత్వ సామాజిక న్యాయము మరియు సాధికరత మంత్రిత్వ శాఖ ధరఖాస్తులు ఆహ్వానిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సోమ వారం ఒక ప్రకటన జారీ చేశారు. అర్హులైన దివ్యాంగులు, దివ్యాంగులకు సేవలు అందిస్తున్న సంస్థలు అవార్డు కొరకు www.disabilityaffairs.gov.in వెబ్ సైట్ లో ఆగస్టు 28వ తేదీ లోగా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేయాలని ఆయన కోరారు. మార్గదర్శకాలు, దరఖాస్తు నమూనా తదితర వివరాలకు వెబ్ సైట్ ను సందర్శించవచ్చని ఆయన సూచించారు.

# ఆజాదీకి రైల్ గాడీ ఔర్ స్టేషన్ ఉత్సవాల ముగింపు

### హైదరాబాద్ రైల్వేస్టేషన్‌లో ఘనంగా జరిగిన ముగింపు వేడుకలు

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు మరియు గనుల శాఖమంత్రి ప్రహ్లాద్ జోషి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని దేశవ్యాప్తంగా వివిధ రైల్వే స్టేషన్లలో ఉన్న సమర యోధులతో సంభాషించారు. వరంగల్‌కు చెందిన సమర యోధుడు కె.చంద్రప్రకాశ్ రావు స్వాతంత్ర్య ఉద్యమంలో తన అనుభవాలను మంత్రితో పంచుకున్నారు.

హైదరాబాద్ రైల్వేస్టేషన్‌లో 'ఆజాదీకి రైల్ గాడి ఔర్ స్టేషన్' ఉత్సవాల మముగింపు భాగంగా తెలంగాణా ప్రాంతానికి చెందిన ముగ్గురు స్వాతంత్ర్య సమర యోధులు కె.చంద్రప్రకాశ్‌రావు పి.మోహన్‌రావు, జి.గాలయ్యలను సన్మానించారు. వారు ముఖ్య అతిథి కేంద్ర పార్లమెటరీ వ్యవహారాలు, బొగ్గు మరియు గనుల శాఖమంత్రి ప్రహ్లాద్ జోషి, రైల్వే శాఖ సహాయమంత్రులు శ్రీరావు సాహెబ్ పాటిల్, దర్శన జర్దోష్, రైల్వే బోర్డు ఛైర్మన్ సీఈఓ వినయ్ కుమార్ త్రిపాఠి తదితరులు పాల్గొన్న చాక్షుష సమావేశంలో పాల్గొని స్వాతంత్ర్య ఉద్యమంలో తమ అనుభవాలను పంచుకున్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకలలో భాగంగా భారతీయ రైల్వేలు 'ఆజాదీకి రైల్ గాడి ఔర్ స్టేషన్' ఉత్సవాల సప్తాహాన్ని ఈనెల 18 నుంచి నిర్వహిస్తోంది. వారం రోజుల పాటు మూర్తిమంతంగా జరిగిన చారిత్రక ఉత్సవాల ముగింపు సంబరాన్ని ఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించి దేశవ్యాప్తంగా 15 రైల్వే స్టేషన్లకు ప్రత్యక్ష ప్రసారం చేశారు.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ (ఇంచార్జి) అరుణ్ కుమార్ జైన్, సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ ఎ.కె.గుప్తా తెలుగు రాష్ట్రానికి చెందిన సమర యోధులతో కలిసి హైదరాబాద్ (నాంపల్లి) రైల్వే స్టేషన్ నుంచి చాక్షుష రీతిలో కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వరంగల్‌కు చెందిన సమరయోధుడు కె.చంద్రప్రకాశ్‌రావు మాట్లాడుతూ, ఉద్యమంలో తన అనుభవాలను జాతిజనులతో పంచుకున్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కథను ఆయన వివరించారు. జాతిపిత మహాత్మా గాంధీ, శ్రీ బాలగంగాధర్ తిలక్ వంటి మహనీయుల నుంచి స్ఫూర్తి పొంది దేశ స్వాతంత్ర్య సముపార్జన కోసం సాగుతున్న పోరాటంలో దుకానని ఆయన వెల్లడించారు. స్వామి రంగనాథానంద నాయకత్వంలో విద్యార్థి ర్యాలీలలో క్రియాశీలక పాత్ర పోషించానని, అప్పుడు తనను అరెస్టు చేసి వరంగల్ జైలుకు పంపారని తెలిపారు. తాను పాఠశాలలో చేరినప్పుడు గాంధీజీ బోధనలు విని ఎంతో స్ఫూర్తి పొందానని 1946లో రాష్ట్రానికి చెందిన ప్రముఖ సమరయోధుడు హయగ్రీవా చారి నేతృత్వంలో బాలభటుడిగా పనిచేశానని, వార్ధా జంక్షన్‌కు వెళ్తున్న మహాత్మాగాంధీని వరంగల్ రైల్వే స్టేషన్‌లో కలిశానని ఆయన తెలిపారు.

ఆ రోజుల్లో నిజాం ప్రభుత్వం మూడురంగుల జెండా ఎగురవేయడాన్ని నిషేధించింది. అయితే ఆ ఉత్తర్వులను తృణీకరించి సమరయోధులు భారత జాతీయ పతాకాన్ని ఎగురవేశారని, తామంతా అజ్ఞాతంలోకి వెళ్లిపోయామని 1948 సెప్టెంబరు 17వ తేదీన హైదరాబాద్ విముక్తి తరువాత బయటికి వచ్చామని తెలిపారు.

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా నిర్వహిస్తున్న 'ఆజాదీకి అమృత మహోత్సవ్' వేడుకలలో భాగంగా భారత రైల్వేలు 'ఆజాదీకి రైల్ గాడి ఔర్ స్టేషన్' సప్తాహాన్ని నిర్వహిస్తుంది. అందులో భాగంగా ఆ చారిత్రక ఉత్సవాల కోసం దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 75 రైల్వేస్టేషన్లు, స్వాతంత్ర్య పోరాటంతో సంబంధం ఉన్న 27 రైళ్లలో వేడుకలను నిర్వహిస్తున్నారు.

గత వారమంతా జోన్‌లోని నాలుగు రైల్వేస్టేషన్లు హైదరాబాద్, విజయవాడ, గుంటూరు మరియు గద్వాల రైల్వేస్టేషన్లలో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. రైల్వేస్టేషన్లు విద్యుత్ దీపాలు, జెండాలతో ఘనంగా అలంకరించారు. స్వాతంత్ర్య ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటూ వీధి నాటకాలు, నృత్యాలు, భక్తిగీతాలాపన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాక రైల్వేస్టేషన్లలో దృశ్య శ్రవణ కార్యక్రమాలు ప్రసారం చేశారు. ఇది రైల్వే ప్రయాణీకులకు మరువలేని అనుభూతి. 'ఆజాదీకి రైల్ గాడి ఔర్ స్టేషన్' కార్యక్రమంలో భాగంగా దక్షిణ మధ్య రైల్వేలోని ప్రతిష్టాత్మక రైలు హైదరాబాద్ నుంచి న్యూఢిల్లీ వెళ్లే తెలంగాణా ఎక్స్‌ప్రెస్ రైలుకు హైదరాబాద్ స్టేషన్‌లో సమరయోధులు జెండా ఊపి సిగ్నల్ ఇచ్చారు.

స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా ఘన చరిత్రను, సంస్కృతిని ప్రజలు సాధించిన ఘనతను చాటేందుకు భారతీయ రైల్వేలు చేపట్టిన 'ఆజాదీకి రైల్ గాడి ఔర్ స్టేషన్' కార్యక్రమం ఉత్తమమైందని రైల్వే శాఖ సహాయ మంత్రి శ్రీరావు సాహెబ్ పాటిల్ దన్వే అన్నారు. సమరయోధులను కలిసి వారితో సంభాషించడం ఆనందకరమైన విషయమని ఆయన అన్నారు. ఎంతో కట్టుబాట్లతో, పట్టుదలతో ఈ సప్తాహాన్ని ఘనంగా నిర్వహించిన భారతీయ రైల్వేలను, అన్ని జోన్లను ఆయన అభినందించారు.

మరొక సహాయ మంత్రి దర్శన జర్దోష్ స్వాతంత్ర్య ఉద్యమ సంప్రదాయాన్ని ప్రతీరోజు జరుపుకోవాలని దేశ ప్రజలకు పిలుపు ఇచ్చారు. మన స్వాతంత్ర్య పోరాటాన్ని గర్వంగా గుర్తుచేసుకోవాలని, అమరులైన సమరయోధులను గౌరవించాలని ఆమె అన్నారు.

అంకిత భావంతో పనిచేసి ఈ వారం రోజుల సంబరాలను విజయవంతం చేసినందుకు అరుణ్ కుమార్ జైన్ తమ ప్రసంగంలో దక్షిణ మధ్య రైల్వే అధికారులు, సిబ్బంది అందరినీ అభినందించారు. స్వాతంత్ర్య సమరంలో కీలకపాత్ర పోషించి అమరులైన త్యాగధనులకు నివాళులర్పించి గౌరవించడానికి 'ఆజాదీకి రైల్ గాడి ఔర్ స్టేషన్' ఉత్సవాలను రూపొందించినట్లు ఆయన తెలిపారు.

సమరయోధుల తోడ్పాటును, వారి త్యాగాన్ని దేశప్రజలకు తెలియజేయడంలో ఉత్సవాల పాత్ర ఎనలేనిదని ఆయన అన్నారు.

# 80 వార్డులో జనం కోసం తెలుగుదేశం కార్యక్రమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 80 వార్డు లో ఉన్న కాంచెట్టు, వేలం వీధి లో తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి విల్లూరి రమణబాబు ఆధ్వర్యంలో జరిగిన 8వ వార్డు జనం కోసం కార్యక్రమంలో 80వార్డు పార్టీ అధ్యక్షులు విశాఖ అర్బన్ ఉపాధ్యక్షులు బి ఎస్ ఎం కె జోగి నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు 80 వార్డు జనం కోసంకార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లి ప్రజలసమస్యలు అడిగి తెలుసుకున్నారు.అధికారం ఇచ్చిన పాపానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చుక్కలు చూపిస్తోందని ప్రజలు వాపోయారు అని జోగి నాయుడు తెలిపారు.వాతావరణంలో పలు మార్పులు వలన పారిశుద్ధ్యం లేకపోవడం వల్ల అంటు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని కాలువలు రోడ్లు శుభ్రం చేయమని పలుమార్లు చెప్పినా పట్టించుకునే నాధుడే లేడని పదవి కోసం పలుమార్లు గడపగడపకు తిరిగినా నాయకులు ఈరోజు ఏమైపోయారు అని ఇలాగే వీరి ధోరణి ఉన్నట్లయితే భవిష్యత్తులో తగు మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని జోగి నాయుడు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బుద్ధ గురువులు బుద్ధ భువనేశ్వరరావు పెంటకోట చంద్రావు విల్లూరి సత్తిబాబు బొడ్డేడ మురళీ కాండ్రేగుల రాజు కర్రి మల్లేశ్వరరావు విల్లూరి రమణబాబు బుద్ధ శ్రీనివాసరావు బుద్ధ లక్ష్మి అప్పారావు కర్రి కళ్యాణ్ పాల్గొన్నారు.

పంచాంగం

మంగళవారం 26-7-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయనం గ్రీష్మ రుతువు
ఆషాఢ మాసం

తిథి : బ. త్రయోదశి సా. 06.46
నక్షత్రం : అర్థ్ర తె. 04.09 వ.
వర్జ్యం : ఉ. 10.33 ల 12.21



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607

## 67 మంది వాలంటీర్ల భర్తీకి చర్యలు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా లో జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న6 7 గ్రామ వాలంటీర్ల భర్తీకి చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 67 ఖాళీలు భర్తీతో అన్ని గ్రామ సచివాలయాలకు గ్రామ వాలంటీర్లు ఉంటారని తద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలోని యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

గ్రామ వాలంటీర్ల భర్తీ కి ఆయా మండల అభివృద్ధి అధికారులు ఈ నెల 25వ తేదీన నోటిఫికేషన్ జారీ చేస్తారని, 27వ తేదీ నుండి 30వ తేదీ సాయంత్రం 05.00 గంటలవరకు దరఖాస్తులు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. ఆగష్టు ఒకటవ తేదీన ధరఖాస్తులు పరిశీలించి, రెండవ తేదీన సెలక్షన్ కమిటీ మౌఖిక పరీక్ష నిర్వహిస్తుందని, ఎంపికైన అభ్యర్థులకు 03వ తేదీన తెలియజేసి 04వ తేదీన ఒక రోజు శిక్షణను ఇచ్చి ఆగష్టు 05 వ తేదీన నియామక ఉత్తర్వులు జారీ చేస్తారని వివరించారు.

ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాలలో గల ఖాళీలను సిపిఒ వెల్లడించారు. జి.మాడుగుల మండలంలో 17, అడ్డతీగల మండలంలో 09, గంగవరం, ఏటపాక, మారేడుమిల్లి మండలాల్లో ఐదేశి, పాడేరు, చింతూరు మండలాలలో నాలుగేసి ముంచింగిపుట్టు, జి.కె వీధి మండలాల్లో మూడేసి, అరకు, వై రామవరం మండలాల్లో రెండేసి, అనంతగిరి, చింతపల్లి, దుంబ్రిగుడ, కొయ్యూరు, కూనవరం, రాజవొమ్మంగి, రంపచోడవరం, వి.ఆర్. పురం మండలాల్లో ఒక్కొక్కటి చొప్పున గ్రామ వాలంటీర్లు ఖాళీలు ఉన్నాయని తెలిపారు.

## పార్కింగ్ స్థలానికి దరఖాస్తులు స్వీకరణ గడువు పొడిగింపు

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అరకు వ్యాలీ మూజియం దుకాణ సముదాయం ముందున్న ఖాళీ స్థలాన్ని వేలం విధానంలో గిరిజన అభ్యర్థులకు కేటాయించడానికి దరఖాస్తులు స్వీరణ గడువు ఈనెల 30 వ తేదీ వరకు పొడిగించామని ఐటిడి ఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు . రుసుము చెల్లించి వాహనాలు నిలుపుదల చేసే విధంగా వేలంలో సొంతం చేసుకున్న అభ్యర్థులకు పార్కింగ్ స్థలం కేటాయిస్తామన్నారు . ఈ మేరకు ఈనెల 4 వతేదీన ఐటిడిఏలో జరిగిన పాలక వర్గ సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందన్నారు . పాలక వర్గం సభ్యుల తీర్మానం మేరకు స్థానిక గిరిజనులకు మాత్రమే పార్కింగ్ స్థలం కేటాయిస్తామని చెప్పారు . పాడేరు ఐటిడి ఏ కార్యాలయంలో దరఖాస్తులను పంపిణీ చేస్తున్నామన్నారు .. ఆసక్తి కలిగిన గిరిజన యువత దరఖాస్తులను పూర్తి చేసి ఈనెల 30 వ తేదీలోగా ఐటిడి ఏ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

# బీజేపీ బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయండి




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని కార్యకర్తలుకు అండగా ఉంటానని మాజీ ఎంపీ కొత్తపల్లి గీత పిలుపునిచ్చారు, సోమవారం పాడేరు ఎన్ జీ ఓ భవనం ఆవరణలో బీజేపీ జిల్లా కార్యకర్తల సమావేశం లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సమావేశం ఆరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని ప్రతీ పేద ప్రజలు కు పథకాలను వివరించాలని గిరిజన ప్రాంతాల్లో తాను ఎంపీ గా ఉన్నప్పుడు 500 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిందని ప్రతీ మారుమూల ప్రాంతాల్లో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా రహదార్లు ,జాతీయ రహదారుల విస్తరణకు గిరిజన ప్రాంతాల్లో కృషి చేశానని ఆమె తెలిపారు ,అల్లూరి సీతారామరాజు జిల్లాలో బీజేపీ బలోపేతం చేసేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు, ఈ సమావేశంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పార్టీ అభివృద్ధి కోసం ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాలని కోరారు, జిల్లా ఇంచార్జ్ పెనుమత్స పరుసరామరాజు మాట్లాడుతూ ఆరకు జిల్లా అన్ని అనుబంధ సంస్థలు కార్యవర్గాన్ని త్వరితగతిన పూర్తి స్థాయిలో పూర్తీ చేయాలని రాష్ట్ర సరళ పోర్టల్ లో అన్ని విభాగాలు ఆన్లైన్ లో నమోదు ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని సూచించారు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి కృష్ణారావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు,జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలు అన్ని మండలాల్లో విస్తృతంగా జరగాలని బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలు పూర్తి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా పదాధికారుల సమావేశంలో పలు తీర్మానాలు 1 ) గిరిజన మహిళను రాష్ట్రపతి చేసినందుకు కేంద్ర నాయకత్వం మరియు నరేంద్ర మోది గార్కి " దన్యవాదం " తీర్మానం . 2 ) బూత్ కమిటీలు , శక్తి కేంద్రాలు , మండల జిల్లా కమిటీలు స్థితి గతులు వాటి పై సమీక్ష . 3 ) జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి గూర్చి మనం వ్యవహరించే వైఖరి . 4 ) పార్టీ బలోపేతంకు మనం తీసుకోవలసిన కార్య చరణ ప్రణాళిక . 5 ) డిల్లీ కు వెళ్ళి రాష్ట్రపతిని కలసి శుభాకాంక్షలు చెప్పుట మరియు మోది గార్కి కలిసి ధన్యవాదలు తెలుపుటకు %ూ% నుండి ఆది వాసి నాయకులకు అవకాశం కల్పించుట గూర్చి రాష్ట్ర పార్టీకు కోరుట . 6 ) ముంపు ప్రాంతం పర్యటన 9 ) ( హర్ గ్రరాంగ్ 7 ) ప్రతి ఇంటిలో జాతీయ జెండా ఎగరయ్యాలి అని అభియాన్ 8 ) మంకి బాత్ ప్రతినెల శక్తి కేంద్రం ,పరిధిలోఏర్పాటు చేయాలని మండల స్థాయిలో పార్టీ జెండా ఆవిష్కరణ మండల కేంద్రాల్లో ఎగుర వేయాలని ,ప్రతీ మండలం లో షోషల్ మీడియా కన్వీనర్ నియమించాలని ,జిల్లా లో వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే సహాయం ప్రతీ కుటుంబానికి 10 వేలు ఆర్థిక సహాయం చేయాలని నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలని సమావేశంలో తీర్మానాలు చేశారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మఠం శాంతకుమారి, జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి,స్టేట్ ఎస్టీ పాలసీ రీసెర్చ్ కన్వీనర్ భారతి,జిల్లా ప్రధాన కార్యదర్సులు సల్లా రామకృష్ణ, డా, రాఘవేంద్రరావు, సీనియర్ నాయకుడు రవికుమార్ పెనుమాక, రాష్ట్ర యువమోర్చా కార్యవర్గ సభ్యుడు మినుముల గోపాల పాత్రుడు, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు మత్యకొండబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు సరభ వేమనబాబు, జిల్లా కోశాధికారి ఆనంద్,మహిళా మోర్చా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, పాడేరు మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర, మండల గిరిజన మోర్చా అధ్యక్షుడు ఆనంతయ్య, గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి అరిమేల రాజు,గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవన్ రాజు ,అరకు మండల అధ్యక్షుడు స్వాభి రామచందర్, గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి దొంబి నైయుడు ,అన్ని మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

విశాఖ సమాచారమ్

మంగళవారం 26-7-2022

# గురువు- శిష్య సంబంధం

సుసంపన్నమైన భారతీయ సాంస్కృతిక సాంప్రదాయరీతి ఇతర నాగరికతలకు భిన్నంగా కనిపిస్తూ అనేక ప్రత్యేక కోణాల్లో వ్యక్తమౌతూ ఉంటుంది. అది మన వారసత్వపు మూలాల్లోకి చొచ్చుకుపోయిన లోతైన ఆలోచనా రీతిని ఆవిష్కరిస్తుంది. గురుశిష్య సంబంధం అనేది మన జీవితాల్లో అటువంటి ఒక అంశం. మన సాంప్రదాయక విలువల్లో విధిగా అది ఒక భాగం. మన భారతీయ సమాజం గురువుని అత్యున్నత పీఠం పై నిలిపింది. ఎందుకంటే గురువుతో సమానులు లేరు. సంత్ కబీర్ చెప్పినట్టు 'గురువు గొప్పదనం మాటలకందనిది, అలాగే శిష్యుడైన వాడిదే గొప్ప అదృష్టం.

అలాగే పరమహంస యోగానంద శిష్యురాలూ, యోగదా సత్సంగ సొసైటీ (వై.ఎస్.ఎస్.) / సెల్ఫ్-రియలైజేషన్ ఫెలోషిప్ (ఎస్.ఆర్.ఎఫ్.) కి పూర్వ అధ్యక్షురాలూ అయిన మృణాళినీ మాత తాను రచించిన 'గురుశిష్య సంబంధం' అనే పుస్తకంలో శిష్యుడి జీవితాన్ని మరెవరూ మార్చలేని విధంగా ఒక గురువు మార్చగలరన్న సత్యాన్ని శక్తివంతంగా ఉద్ఘాటించారు. శిష్యుడిని అన్ని విధాలా తనకు ప్రతిరూపంగా తయారుచేయడానికి కావలసిన శక్తి, సహజమైన సామర్థ్యం గురువు కలిగి ఉంటారు.

నేటి ప్రపంచంలో బాగా పేరున్న ఒక గురువును పట్టుకోవడం తేలికే. అయితే యోగానంద గురువును ఎంచుకోవడంలో జాగ్రత్త వహించమని సలహా ఇచ్చారు: 'జీవితమనే లోయలో నీవు గుడ్డిగా తప్పటడుగులు వేస్తూ వెళ్తున్నపుడు, కళ్ళున్నవారి సహాయం నీకు కావాలి.. ఆ మార్గం సత్యమైనదా, కాదా అని తెలుసుకోవడానికి, దాని వెనుక ఎటువంటి గురువు ఉన్నారు, ఆయన చేసే పనులు తాను భగవంతుని చేత నడపబడుతున్నట్టు ఉన్నాయా, లేక తన స్వంత అహంతో నడపబడుతున్నట్టు ఉన్నాయా అని విచక్షణతో తెలుసుకోండి. ఆత్మసాక్షాత్కారం పొందని గురువుకు ఎంత పెద్ద శిష్య బృందం ఉన్నా అతడు మీకు దైవ సామ్రాజ్యాన్ని చూపలేరు.

మరణం లేని గురువుగా, శతాబ్దాలుగా హిమాలయాల్లో జీవించి ఉన్న మహావతార బాబాజీ తన గొప్ప శిష్యులలో ఒకరైన లాహిరీ మహాశయులకు 1861లో ఎవరికీ తెలియకుండా మరుగున పడిపోయిన క్రియాయోగంలో దీక్ష ఇచ్చారు. ఆ తరువాత ఆయన శిష్యులైన శ్రీయుక్తేశ్వర్ అలుపెరగని ప్రయత్నాలతో క్రియాయోగం యొక్క ఆశీస్సు ఈరోజు మరింతగా వర్ధిల్లుతోంది.

ప్రపంచవ్యాప్తంగా జీవితాల్ని మార్చగల ఉజ్జ్వల ఆధ్యాత్మిక కావ్యంగా ప్రఖ్యాతి పొందిన తన 'ఒక యోగి ఆత్మకథ' లో గురుశిష్య సంబంధాన్ని గురించి యోగానంద ఎంతో ప్రేమతోనూ ఓర్పుతోనూ అత్యంత వివరంగా వివరించారు.

ఎంతో జాగ్రత్తతోనూ సూక్ష్మదృష్టితోనూ శ్రీయుక్తేశ్వర్ ఇచ్చిన శిక్షణతో యోగానంద భగవంతుడితోనూ గురువుతోనూ అనుసంధానం లో ఉండడం ఎలాగో చూపించిన ఒక నిజమైన దృష్టాంతంగా రూపుదిద్దుకొన్నారు. ఇక యోగానంద తన వంతుగా యోగధ్యానం, సమతుల జీవనాన్ని బోధించే తన సార్వత్రిక బోధనల ద్వారా తన జీవిత కాలంలో వేలకొద్దీ శిష్యులకు, అనంతరం లక్షలాది మందికి ఆధ్యాత్మిక నేస్తంగా, మార్గదర్శకునిగా, తత్వవేత్తగా తోడ్పాటు నందించారు.

'జగద్గురువు'గా గుర్తింపు పొందిన యోగానంద పతంజలి మహాశయుడు బోధించిన అష్టాంగయోగ మార్గంపై ఆధారపడిన తన ఆధ్యాత్మిక సాధనా పద్ధతిని విశ్వాసంతో, స్థిరంగా అభ్యసించడం అనేదానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు.

ప్రతి వ్యక్తీ ఒక ఆత్మ అనీ అంతర్గతంగా అది పరమాత్మతో తన ఏకత్వాన్ని పునఃస్థాపించుకోవడానికి తపిస్తుంటుందనీ యోగానంద అర్థమయ్యేలా చెప్పారు. సత్యాన్వేషకులందరూ లోతుగా అర్థం చేసుకోవడం కోసం ధార్మిక గ్రంథాలైన 'భగవద్గీత',కు ఆయన వ్యాఖ్యానాలు రాశారు.

భారతదేశపు గొప్ప గురువులకు మనం అందించగల అత్యంత మధురమైన నివాళి. గురువు ఆదర్శాలకు పునరంకితం కావడం ద్వారా చిత్తశుద్ధి గల శిష్యుడు ఆత్మసాక్షాత్కార నిచ్చెనపై తరువాతి మెట్టును ఎక్కుతాడు.

# బీజేపీలో అట్టడుగు వారికి అందలం







**పాడేరు, (విశాఖ సమాచారమ్):** బీజేపీ లో అట్టడుగు వర్గాలకు పథకాలను అందించడమే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉద్దేశ్యం అని అందుకే ప్రతి మహిళలు కు ఉజ్వల యోజన, ప్రతి గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా మారుమూల గ్రామాల్లో కోలాయి ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించడం జరుగుతుంది అని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు నిర్మల కిషోర్ అన్నారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఎన్ జి ఓ కార్యాలయం ఆవరణలో సోమవారం బీజేపీ మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వివరించడం జరిగింది, ముఖ్యంగా భారత 15వ రాష్ట్ర పతిగా గిరిజన మహిళా అయినా శ్రీ మతి ద్రౌపతి ముర్ము గారిని ఎన్డిఏ అభ్యర్థిగా నిలబెట్టి అకండ మెజారిటీ తో గెలిపించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు, మహిళలకు, గిరిజనుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ బీజేపీ అని అన్నారు,వచ్చే శాసన సభ ఎన్నికల్లో బీజేపీ గెలుపు దిశగా వెళ్ళటం కోసం కార్యకర్తలు, నాయకులు కృషి చెయ్యాలని. మాజీ ఎంపీ కొత్తపల్లి గీత పిలుపు నిచ్చారు, ఈ సందర్భంగా బీజేపీ సంక్షేమ కార్యక్రమాలుకు ఆకర్షతులు ఐన మహిళలు రంపచోడవరం, పాడేరు, అరకు నియోజకవర్గలకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో బీజేపీ మహిళా మోర్చా లో చేరారు, కార్యక్రమం అనంతరం రాష్ట్ర పతిగా గిరిజన మహిళ ఎన్నికైన సందర్భంగా జాతీయ జెండాలతో పాడేరు పట్టణం లో భారీ ర్యాలీ నిర్వహించి, భారత ప్రధాని నరేంద్ర మోడీ గారికి ధన్యవాదములు తెలిపి, నూతన రాష్ట్ర పతిగారికి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మఠం శాంత కుమారి, బీజేపీ అరకు ఇంచార్జి పరుసు రామరాజు, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు,గిరిజన మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు కే వి సత్యనారాయణ,మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు రోహిణి, సాధినేని యామిని శర్మ,గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణ రావు,సీనియర్ నాయకుడు రవికుమార్ పెనుమాక జిల్లా నాయకులు సల్ల రామకృష్ణ, కె రాఘవేంద్ర రావు బుల్లి కొండలు,ఈ స్వప్న కుమారి,బి వి భారతి యువ మోర్చా అధ్యక్షుడు ఆనంతయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మునుముల పాత్రుడు, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు మత్య కొండబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు సరభ వేమనబాబు , మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర, గిరిజన మోర్చా గిరిజన వివిధ మోర్చాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో "హర్ ఘర్ తిరంగ" కార్యక్రమాలు ఘనంగా నిర్వహిద్దాం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా "హర్ ఘర్ తిరంగ " కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ప్రతి ఇంటిపై, దుకాణాలు, కార్యాలయాలలో అన్ని ప్రాంతాల్లో ఘనంగా త్రివర్ణ పతాకం ఎగరవేయాలని ఆగస్ట్ 1 నుండి 15 వరకు వివిధ కార్యక్రమాలు దేశ స్వాతంత్ర్య స్ఫూర్తితో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టంశెట్టి ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నందు హర్ ఘర్ తిరంగ కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాల సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఘనంగా దేశభక్తిని, జాతీయ భావాన్ని పెంపొందించేలా పలు కార్యక్రమాలు రూపకల్పన చేసి నిర్వహించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిందని , ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని రోజు వారీ సమగ్రమైన కార్యాచరణను రూపొందించిందని బహుముఖ ప్రచార వ్యూహంతో ప్రజలకు అవగాహన కల్పించే దిశలో ప్రచారపత్రికల్లో ప్రకటనలు, ర్యాలీలు నిర్వహించాల్సి ఉంటుందని, స్వాతంత్ర్య సమర యోధులను సన్మానించడం తదితర వాటిని ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని తెలిపారు.

జిల్లాలోని పరిశ్రమలతో పాటు సంబంధిత వ్యాపకంలో ఉన్న ఇతర సంస్థలు, దుకాణాలు, వాణిజ్య సముదాయాలు అన్నింటిపైనా జాతీయ పతాకాన్ని ఎగురవేసేలా మరియు వారి ఉద్యోగులకు జాతీయ పతాకాన్ని పంపిణీ చేసేలా చూడాలని అధికారులకి ఆదేశాలు ఇచ్చారు..

ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు వారి నివాస సముదాయాల వద్ద, సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలలు, కాలేజీలు, యూనివర్శిటీలు తదితర ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ చేయాలని ఆజాదీ కా అమృత్ మహోత్సవ లోగో ఉండేలా సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.జాతీయ పతాకాలు ప్రభుత్వం నుండి జిల్లా కేంద్రానికి వచ్చే వాటిని, అటవీ శాఖ నుండి అందే సపోర్ట్ కర్రలను మండలాలకు, ప్రతి ఇంటికి చేర్చి"హర్ ఘర్ తిరంగ' అవగాహన కలిపించాలని ఆదేశించారు. ఆగస్ట్ 1 నుండి 15 వరకు వివిధ కార్యక్రమాల రూపకల్పన చేశారని అందులో దేశభక్తి చాటి చెప్పే సాంస్కృతిక కార్యక్రమాలు, చర్చా గోష్టిలు, వ్యాస రచన పోటీలు, ప్రసంగాలు, నాటికలు, ఇలా పలు కాంపిటీషన్లు ఏర్పాటు చేసి మన స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాలు నిర్వహించాలని, అలాగే హర్ ఘర్ తిరంగ షెడ్యూల్ ప్రకారం ఘనంగా నిర్వహించాలని తెలిపారు. జాతీయ జెండాను గౌరవ ప్రదంగా వాడాలని ఇండియన్ ఫ్లాగ్ కోడ్ ను పాటించాలని ఎక్కడ పడితే అక్కడ పడవేయరాదని , అలా కాకుండా ఎవరయినా నిర్లక్ష్యం వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి , జిల్లా రెవెన్యూ అధికారి వెంకట రమణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జ్యూట్ మిల్ బకాయిలు గురించి ఎమ్మెల్యే అవంతికి వినతి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** చిట్టివలస జ్యూట్ మిల్ కొంతమంది కార్మికులకు రావాల్సిన బకాయిలు చెల్లించకుండా యజమాని బాజోరియ నిర్లక్ష్యం చేస్తున్నారు. అందువల్ల సోమవారం మాజీ మంత్రి వర్యులు భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కి వినతిపత్రం ద్వారా ఎంతమందికి ఏవేవి బకాయిలు రావాలో వివరించి ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళారు. ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి యజమాని బజోరియ ని, అలాగే పి. ఎఫ్ కమిషనర్ ను,, జేసీఎల్ ని నేటి మధ్యాహ్నం 2.గంటలకు ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చిల్ల వెంకటరమణ రెడ్డి, జీరు వెంకటరెడ్డి, కొండపు ఈశ్వరరావు,చిల్ల రామ్ పైడయ్య రెడ్డి, మద్దెల దేవుళ్ళు,సాడి అచ్చరావు, నరవ రామారావు పాల్గొన్నారు.

# స్టాండిగ్ కమిటీ సదస్సుకు హాజరైన టీటీడీ చైర్మన్



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ నందు నూతనంగా జరగబోయే స్టాండింగ్ కమిటీ ఎన్నికల అవగాహన సదస్సుకు విచ్చేసిన గౌరవనీయ పెద్దలు ఉమ్మడి విశాఖ జిల్లా రీజినల్ కో-ఆర్డినేటర్ మరియు టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని , పారిశ్రామికశాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్‌ని మాజీ మంత్రివర్యులు, స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఇంచార్జ్ కాకినాడ ఎమ్మెల్యే కురసాల కన్నబాబుని, మాజీ మంత్రివర్యులు, భీమిలి శాసనసభ్యులు, నగర అధ్యక్షులు అవంతి శ్రీనివాసరావుని, విశాఖ కార్పొరేషన్ మేయరు గొలగాని హరి వెంకట కుమారిని, ఈ కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిసి, అలాగే సహచర కార్పొరేటర్లకు 27వ తారీఖున జరిగే స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో ఓటు వేసి గెలిపించమని అభ్యర్థించిన 68వ వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్.

# సెమినార్‌ని జయప్రదం చేయండి




**గాజువాక, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్టీల్ ప్లాంట్ లో సిఐటియు స్థాపించి 40 వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంగా" స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ- కార్మికుల కర్తవ్యం" అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నారు. దీనిని జయప్రదం చేయాలని స్టీల్ సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జె అయోధ్యరామ్, వైటి దాస్ పిలుపునిచ్చారు. నేడు ఆ సెమినార్ విషయాలతో కూడిన గోడపత్రులను ప్లాంట్ లోని LMMM పార్కులో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా స్టీల్ సిఐటియు అధ్యక్షులు జె అయోధ్యరామ్ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ పై కేంద్ర ప్రభుత్వం ఆది నుంచి సవతి తల్లి ప్రేమనే చూపుతోందని అందులో భాగంగానే అనేక ప్రయత్నాలను నేటికీ కొనసాగిస్తోందని ఆయన అన్నారు. దీనికి వ్యతిరేకంగా స్టీల్ సిఐటియు కార్మికులను చైతన్యపరచి వాటిని త్రిప్పి కొట్టగలిగామని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేడు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక కర్తవ్యాలను కార్మికులకు వివరించడం కోసమే ఈ సెమినార్ ను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. కనుక దీనిలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి వై టి దాస్ మాట్లాడుతూ ఈ సెమినార్ లో ముఖ్య వక్తలుగా రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి ఏమ్ ఎ గఫూర్, రాష్ట్ర సిఐటియు అధ్యక్షులు సిహెచ్ నరసింగరావు, స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి లలిత్ మిశ్రా పాల్గొని కార్మికుల కర్తవ్యాలను వివరిస్తారని ఆయన అన్నారు. దీనిని ఉక్కునగరం లోని స్టీల్ క్లబ్ సెక్టార్-1 లో ఈనెల 28వ తారీఖున మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. కనుక దీనిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు బి అప్పారావు, యు రామస్వామి, పి శ్రీనివాసరాజు, నీలకంఠం, కె.వి సత్యనారాయణ, యు వెంకటేశ్వర్లు, బి మహేష్, ఆనంద్, వి మురళి, శ్రీనివాసులు రెడ్డి, వి డి వి పూర్ణచంద్రరావు, వీరస్వామి తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ముంపు మండలాల్లో విస్తృతంగా వైద్య సేవలు





**చింతూరు, (విశాఖ సమాచారమ్):** చింతూరు ఐటీడీఏ పరిధిలో వరద ముంపుకు గురైన నాలుగు మండలాల్లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు వరద బాధితులకు విస్తృతంగా వైద్య సేవలు అందిస్తున్నారు.జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. పుల్లయ్య ఆధ్వర్యంలో ఈ నెల 12 వ తేదీ నుండి ఇప్పటి వరకు సుమారు 560 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సుమారు 16 వేల మందికి వైద్య సేవలు అందించారు. వీటితో పాటు ఇప్పటి వరకు 90 పైగా మొబైల్ మెడికల్ క్యాంపులు కూడా ఏర్పాటుచేసి చికిత్సలు అందిస్తున్నారు. ముంపు గ్రామాల ప్రజలకు 18 వైద్య బృందాలు సేవలందిస్తున్నారు. ఇంతవరకు ఇతర జిల్లాల నుండి, రాష్ట్ర ప్రధాన కేంద్రం నుండి 29 మంది డాక్టర్లను తీసుకు వచ్చి బాధితుల ఆరోగ్యానికి డోకా లేకుండా వైద్య సేవలు అందిస్తున్నారు. వైద్యాధికారులు, ఎ.యన్.యంలు ఆశవర్కర్లు వరద బాధితులకు నిరంతరం వైద్య సేవలు అందించడంలో నిమగ్నమయ్యారు. చింతూర్, కూనవరం, వి ఆర్ పురం, ఎటపాక మండలాలలో వరద బాధితులకు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు కూడా ఏర్పాటు చేసి వైద్య సేవలు తో పాటు వైద్య, రక్త పరీక్షలు చేసి ఉచితముగా మందులు అందిస్తున్నారు. పునరావాస కేంద్రాల పరిధిలో ఉన్నటువంటి బాధితులకు అంటు వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు వైద్యాధికారులు వైద్య సిబ్బంది, పర్యవేక్షించి తగు చర్యలు తీసుకుంటున్నారు.

ఇంతటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా గర్భిణీలను అశ్రద్ధ చేయకుండా వారికి కూడా సపర్యలు చేస్తున్నారు. వరద హెచ్చరిక అందిన నాటి నుండి ఇప్పటి వరకు 214 మంది గర్భిణులను, మరో 25 మంది హైరిస్క్ గర్భిణీలను యుద్ధ ప్రాతిపదికన సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అందులో 34 మంది పండంటి బిడ్డలకు జన్మనిచ్చారు. రోగులకు అవసమైన ఏడు యూనిట్ల రక్తాన్ని మార్పిడి చేశారు. సుమారు 23 వేల మందికి ఫీవర్ సర్వే చేశారు.

# వానాకాలంలో వీటిని తింటే జలుబు, జ్వరాన్ని తరిమేయవచ్చు

వానాకాలంలో చాలా మంది ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. వాతావరణం మార్పు అవుతున్న కొద్దీ ఒక్కొక్కరిని అనారోగ్యం చుట్టు ముడుతుంది. చాలా మందికి జలుబు పెద్ద సమస్యగా మారుతుంది. ఈ కాలంలో రోగనిరోధక శక్తి కూడా తగ్గుతుంది. దీని వల్ల జలుబు, దగ్గు, జ్వరం వెంటనే వచ్చేస్తాయి. ఈ వర్షాకాలంలో పలు జాగ్రత్తలు తీసుకుంటేనే ఈ సమస్యల నుండి బయటపడవచ్చు.



వానాకాలంలో ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. బయట ఫుడ్ జోలికి అస్సలే వెళ్లకూడదు. రోగ నిరోధక శక్తిని పెంచే ఆహార పదార్థాలను తీసుకుంటే ఈ కాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవచ్చు. జలుబు, దగ్గు, జ్వరం నుండి తట్టుకోవాలంటే ఈ ఆహార పదార్థాలు తీసుకోవాలి.

1. అల్లం వానాకాలంలో ఇమ్యూనిటీని పెంచే ఆహార పదార్థాలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వీటి వల్ల జలుబు, దగ్గు లాంటి రోగాల నుండి బయట పడవచ్చని చెబుతున్నారు. అల్లం తీసుకుంటే మంచి రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వానాకాలంలో తప్పక తీసుకోవాల్సిన వాటిలో అల్లం కూడా ఒకటి. అల్లం తినడం వల్ల జలుబు నుండి రిలీఫ్ పొందవచ్చు. అల్లం ఛాయ్ తాగినా మంచి ఫలితం ఉంటుంది. కూరల్లో వేసుకుంటే రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం సొంతం అవుతుంది.

2. కొబ్బరి నీళ్లు ఎండాకాలంలోనే కాదు వానాకాలంలోనూ డిహైడ్రేషన్ కు గురయ్యే ప్రమాదం ఉంటుంది. వర్షాకాలంలో ఎక్కువగా దాహం వేయదు. అందుకని చాలా మంది తక్కువగా నీరు తాగుతుంటారు. తక్కువ నీటిని తాగడానికి మరో కారణం.. పదే పదే బాత్రూమ్కు వెళ్లాల్సి వస్తుందని.. తక్కువ నీళ్లు తాగుతుంటారు. ఇలా తక్కువ నీళ్లు తాగితే డీహైడ్రేషన్ కు గురయ్యే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి సమయంలో కొబ్బరి నీళ్ల తాగితే మంచి ఉపశమనం దొరుకుతుంది. ఎప్పుడూ హైడ్రేషన్ గా ఉండేందుకు ఇవి చక్కగా పని చేస్తాయి. ఇందులోని ఎలక్ట్రోలైట్స్ అన్ని రకాలుగా మంచివి.

3. సూప్ వానాకాలంలో వేడి వేడి సూప్ తాగుతుంటే చాలా బాగుంటుంది. గోరు వెచ్చని సూప్ తాగడం వల్ల గొంతు నొప్పి, ముక్కు దిబ్బడ లాంటి సమస్యల నుండి బయట పడవచ్చు. సూప్ త్వరగా జీర్ణం అవుతుంది. సూప్ లో విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్ లు పుష్కలంగా ఉంటాయి. సూప్ ను చాలా ఈజీగా ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. వెజ్ సూప్స్, చికెన్ సూప్స్, గార్లిక్ సూప్స్ ఇలా పలు రకాల సూప్స్ ను ట్రై చేయవచ్చు. ఇందులోకి కొద్దిగా పెప్పర్ యాడ్ చేసుకుంటే ముక్కు దిబ్బడ నుండి త్వరగా ఉపశమనం లభిస్తుంది. మసాలాలు కలిపినా చక్కని ప్రయోజనం ఉంటుంది. యూట్యూబ్ ఓపెన్ చేసి సూప్ తయారీ అని కొడితే వేలల్లో రిజల్ట్స్ వస్తాయి. దేనినైనా ఒకదాన్ని ఫాలో అయితే మంచి నోరూరించే సూప్ ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. దీని బయటకు వెళ్లాల్సిన పని కూడా తప్పుతుంది.

4. వెల్లుల్లి వెల్లుల్లి మంచి ఆరోగ్య ప్రధాయిని. ఇది కేవలం రుచిని అందివ్వడమే కాదు.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది వెల్లుల్లి. వెల్లుల్లిలోని ఔషధ గుణాల గురించి చాలా మందికి తెలిసి ఉండదు. కూరల్లో రుచి కోసమే వీటిని ఎక్కువగా వాడుతుంటారు. ఇవి చాలా ఆరోగ్య సమస్యలను దూరం చేస్తాయి. వెల్లుల్లి తింటే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని పోషకాహార వైద్యులు చెబుతున్నారు. వెల్లుల్లిని కూరల్లో భాగం చేసుకుని రోజూ తీసుకుంటే... ఇమ్యూనిటీ పెరగడంతో పాటు జలుబు, ఫ్లూ వంటి సమస్యల్ని తరిమి కొట్టవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

ప్రోటీన్ ఫుడ్స్ వానాకాలంలో ప్రోటీన్ ఫుడ్స్ చాలా మేలు చేస్తాయి. సాల్మన్ చేపలు, గుడ్లు, చికెన్, సీజనల్ ఫ్రూట్స్ తీసుకోవాలి. ఇవి శరీర జీర్ణ క్రియ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు ఇమ్యూనిటీని పెంచుతాయి. అనవసరమైన కొవ్వును కరిగించడంలో చేపల్లో విటమిన్లు ఉపయోగపడతాయి. వానాకాలంలో దొరికే పండ్లను తీసుకోవాలి. ఈకాలంలో వేడి వేడి ఆహారాన్ని తీసుకోవాలి. కొంత చలిగా ఉంటుంది కాబట్టి వేడి భోజనం చేస్తే ఉపశమనం పొందిన ఫీలింగ్ కలుగుతుంది. వీటితో పాటు జలుబు చేస్తే తరచూ ఆవిరి పట్టుకోవాలి. ఈ విధంగా కూడా జలుబు నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు.

# మలబద్ధకం పోవాలంటే.. ఇవి తినండి..!

ఈ రోజుల్లో మలబద్ధకం చాలామందిని వేధించే సమస్య. మలబద్ధకం అనేది జీర్ణక్రియకు సంబంధించిన సాధారణ ఇబ్బంది. ప్రతి ఉదయం మలవిసర్జన సాఫీగా అయితే... ఆ రోజంతా ప్రశాంతంగా ఉంటుంది. 'ఆ ఒక్క పనీ' జరగకుండా పేగులు మొరాయిస్తే అది నరకంగానే ఉంటుంది. మలబద్ధకం వల్ల కడుపులో అసౌకర్యంగా, ఇబ్బందిగా ఉంటుంది. అంతేకాదు, మలద్వారం కోసుకుపోవడం, రక్తస్రావం, పైల్స్ ఏర్పడే అవకాశం ఉంది. మలబద్ధకం సమస్య రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. జంక్ ఫుడ్, వేయించిన ఆహారం, ప్రాసెస్డ్ ఫుడ్, నీరు తక్కువగా తీసుకోవడం, ఆహారంలో ఫైబర్ తక్కువగా ఉండటం, బలహీనమైన జీవక్రియ, రాత్రిపూట ఆలస్యంగా తినడం, నిశ్చల జీవనశైలి వంటి కారణాల వల్ల మలబద్ధకం సమస్య వచ్చే అవకాశం ఉంది.

మలబద్ధకం పెద్దపేగుకు మాత్రమే పరిమితయ్యేది కాదు, ఇది మూత్రపిండాలపైనా ప్రభావం చూపుతోందని నిపుణులు చెబుతున్నారు. మలబద్ధకానికి కిడ్నీ సమస్యలకు సంబంధం ఉంది. మలబద్ధకం సమస్య ఎక్కువకాలం ఉంటే.. జీర్ణవ్యవస్థ సమస్యలు, తలనొప్పి, గ్యాస్, ఆకలి లేకపోవడం, బలహీనత, వికారం, ముఖం మీద మొటిమలు, నల్ల మచ్చలు వంటి సమస్యలు మొదలవుతాయి. మలబద్ధకం సమస్యను తగ్గించుకోవడానికి మందులు వాడుతూ ఉంటారు. కానీ, ఈ మందులు ఎక్కువగా వాడితే ఆరోగ్యానికి హాని జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంటి నివారణలు మలబద్ధకం సమస్యను దూరం చేయడానికి సహాయపడతాయని అన్నారు.



**నల్ల కిస్‌మిస్..** నల్ల కిస్‌మిస్ మలబద్ధకం సమస్యను దూరం చేయడానికి సహాయపడుతుంది. నల్ల కిస్‌మిస్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మలాన్ని వదులు చేస్తుంది, ప్రేగు కదలికను మెరుగుపరుస్తుంది. దీనివల్ల మలాన్ని విసర్జించేటపుడు ఎక్కువ ప్రెజర్ పెట్టనవసరం లేదు. దీని వల్ల మలబద్ధకం, అజీర్ణం, ఎసిడిటీ సమస్యలు దూరమవుతాయి. డ్రైఫ్రూట్ తినడం వల్ల వాత దోషం పెరుగుతుంది. దీనివల్ల గ్యాస్ట్రిక్ సమస్యలకు దారితీస్తుందని డా. దీక్షా భావ్‌సర్ అన్నారు. మంచి రిజల్ట్స్ కోసం కిస్‌మిస్ నానబెట్టుకుని తినడం మంచిదని అన్నారు. దీని వల్ల జీర్ణక్రియ సమస్యలు రావు.

**మెంతులు..** మెంతులు తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కానీ పిత్త దోషం, ఉన్నవారు మెంతులకు దూరంగా ఉండాలని డా. దీక్షా భావ్‌సర్ అన్నారు. ఒక టీస్పూన్ మెంతి గింజలను రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే తీసుకోవడం మంచిదని డాక్టర్ దీక్షా సూచిస్తున్నారు. మెంతి గింజలను పొడిచేసుకుని, నిద్రపోయేముందు ఒక టీస్పూన్ గోరువెచ్చని నీటిలో వేసుకుని తీసుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

**ఉసిరి జ్యూస్..** ఉసిరి మలబద్ధకానికి ఔషధలా పని చేస్తుందని అన్నారు. ఉసిరి ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తుందని అంటున్నారు. ఉసిరిలో ప్రోటీన్లు, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ , కాల్షియం, ఐరన్, ఫాస్పరస్, పొటాషియం వంటి మినరల్స్ పుష్కలంగా ఉంటాయి.

**ఆవు నెయ్యి..** A2 ఆవు నెయ్యి (దేశీయ ఆవుల నుంచి సేకరించిన పాలతో తయారు చేసిన నెయ్యి) మీ జీవక్రియను మెరుగుపరుస్తుంది. దీనిలో విటమిన్లు ఏ,డీ, ఈ, కే వంటి విటమిన్లు ఉన్నయి. ఆరోగ్యకరమైన కొవ్వులను శరీరంలో నిర్వహించడానికి ఈ పోషకాలు సహాయపడతాయి. ఒక టీస్పూన్ ఆవు నెయ్యిని ఒక గ్లాసు గోరువెచ్చని ఆవు పాలతో కలిపి తీసుకుంటే దీర్ఘకాలిక మలబద్ధకం ఉన్నవారికి ఉత్తమంగా పనిచేస్తుందని డా. దీక్షా భావ్‌సర్ అన్నారు.

**ఆవు పాలు..** ఆవు పాలు మలబద్ధకం సమస్యకు ఔషధంలా పనిచేస్తాయి. ఆవు పాలు ప్రేగు కదలిక ప్రక్రియను సులభతరం చేస్తాయి. ఆవు పాలు పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికీ మేలు చేస్తాయి. గర్భిణీ స్త్రీలు కూడా ఆవు పాలు తీసుకోవచ్చు. పిత్త స్వభావం ఉన్నవారికి ఆవుపాలు మేలు చేస్తాయని ఆయుర్వదే వైద్యులు సూచిస్తున్నారు. నిద్రపోయే ముందు ఒక గ్లాస్ పాలు తాగితే మంచిది.

# బ్రేక్‌ఫాస్ట్‌లో ఇవి తింటే.. హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో



ప్రస్తుతం చాలా మంది ఎదుర్కొంటోన్న ఆరోగ్య సమస్యల్లో హైపర్‌టెన్షన్ ఒకటి. దాదాపుగా ప్రతీ ఇంట్లో ఎవరికో ఒకరికి బీపీ ఉంటుంది. ధమనుల్లో రక్తం అధిక ఒత్తిడితో ప్రసరించడం వల్ల హైపర్‌టెన్షన్ సమస్య వస్తుంది. జీవనశైలిలో మార్పులు, అధిక బరువు, నిద్రలేమి, ఉప్పు ఎక్కువగా తీసుకోవడం, శారీరక శ్రమ లేకపోవడం, స్ట్రెస్, పెయిన్ కిల్లర్స్ ఎక్కువగా వాడటం వల్ల హైపర్‌టెన్షన్ వచ్చే అవకాశం ఉంది. హై బీపీ కంట్రోల్‌లో ఉంచుకోకపోతే.. గుండం సమస్యలు, గుండెపోటు, కిడ్నీ సమస్యలు, కంటిచూపు దెబ్బతినడం వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్ ప్రకారం, గుండె జబ్బులు, మరణాల ప్రమాదాన్ని తగ్గించడానికి హైపర్‌టెన్షన్ నియంత్రించడం చాలా అవసరం. కాబట్టి ఎప్పటికప్పుడు బీపీ చెక్ చేయించుకుంటూనే దాన్ని అదుపులో ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బరువు తగ్గడం, సోడియం తక్కువగా తీసుకోవడం, పోషకాహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే.. హైబీపీని కంట్రోల్‌లో ఉంచుకోవచ్చని అంటున్నారు. హైపర్ టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవడానికి ఫ్యాట్ టూ స్లిమ్ డైరెక్టర్, న్యూట్రిషనిస్ట్ డైటీషియన్ శిఖా అగర్వాల్ శర్మ కొన్ని బ్రెక్ ఫాస్ట్ రిసిపీలు సూచించారు. ఇవి మన డైట్‌లో చేర్చుకుంటే.. హైబీపీ కంట్రోల్‌లో ఉంటుందని శిఖా అగర్వాల్ అన్నారు.

**పెసర దోశ..** పెసర పప్పులో ఫైబర్, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటుంది. హైపర్‌టెన్షన్ పేషెంట్స్‌కు వారి బ్రేక్‌ఫాస్ట్‌లో పెసర పప్పు బెస్ట్ ఆప్షన్. పెసర దోశ తయారు చేసుకుంటే.. రోజంతా వారి బీపీ కంట్రోల్‌లో ఉంటుంది. హైబీపీ పేషెంట్స్ వారి టిఫిన్‌లో పెసర్ చేర్చుకుంటే మంచిదని శిఖా అగర్వాల్ అన్నారు.

**రాజ్మా సలాడ్..** హైపర్‌టెన్షన్ పేషెంట్స్‌కు రాజ్మా సూపర్ ఫుడ్‌లా పనిచేస్తుందని శిఖా అగర్వాల్ అన్నారు. మీ బ్రెక్ ఫాస్ట్‌లో రాజ్మా సలాడ్ తీసుకుంటే.. బీపీ కంట్రోల్‌లో ఉంటుందని సూచించారు. రాజ్మా సలాడ్ చేయడానికి అరకప్పు ఉడికించిన రాజ్మా, ఉల్లిపాయలు, టమోటాలు, క్యాబేజీ, స్ప్రింగ్ ఆనియన్స్, వాల్‌నట్స్, వేరుశనాగలు వేసి కలపాలి. దీనిలో నిమ్మకాయ, కొంచెం ఉప్పు, మిరియాలు వేస్తే దాని టేస్ట్ పెరుగుతుంది. హెల్తీ, టేస్టీ బ్రేక్‌ఫాస్ట్‌తో హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది.

**జొన్న రొట్టె..** జొన్నల్లో ఐరన్, మెగ్నీషియం, కాపర్, క్యాల్షియం, జింక్, విటమిన్ బి-3, ప్రొటీన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇందులో మెండుగా ఉండే పొటాషియం బీపీని నియంత్రించడంలో సహాయపడుతుంది. ప్రొటీన్లు సమృద్ధిగా ఉండే జొన్నల్ని ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఎక్కువ సేపు పొట్ట నిండుగా ఉండేలా చూసుకోవచ్చు. బరువు అదుపులో ఉంటుంది. రక్తనాళాల్లో చెడు కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయులను పెంచడంలో జొన్నలు సహకరిస్తాయి. దీనివల్ల గుండె సంబంధిత సమస్యల ముప్పు తగ్గుతుంది. శరీరంలో రక్తప్రసరణను మెరుగుపరచడానికి జొన్నలు తోడ్పడతాయి.

**కీరా రైతా..** కీరా రైతా హైపర్‌టెన్షన్ పేషెంట్స్‌కు మేలు చేస్తుందని శిఖా అగర్వాల్ అన్నారు. కీరా రైతా మనల్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది, టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. ఇందులో ఉండే పీచు పదార్థం జీర్ణశక్తిని పెంచడంలో తోడ్పడుతుంది. కీరా దోసను రోజూ సలాడ్స్‌లో భాగం చేసుకోవడం లేదంటే కొవ్వు శాతం తక్కువగా ఉండే పెరుగులో ముంచుకుని తినడం వల్ల బరువు అదుపులో ఉంటుంది.

# ఆరోగ్యకరమైన, చిక్కులేని జుట్టు కావాలా?



జుట్టు మీ ముఖానికి గొప్ప మరియు బహుముఖ రూపాన్ని ఇవ్వగల ఒక విషయం. ప్రతి ఒక్కరి జుట్టు రకం భిన్నంగా ఉంటుంది. పొడవాటి మరియు మెరిసే జుట్టును కోరుకోని వారు ఉండరు. అన్ని సమయాలలో, మహిళలు మెరిసే పొడవాటి జుట్టు కోసం మార్గాలను అన్వేషిస్తారు. అయితే, ప్రతి ఒక్కరూ పొడవాటి మరియు మెరిసే జుట్టును పొందలేరు. అయితే, మీరు మీ జుట్టు పొడవును పెంచలేరని దీని అర్థం కాదు. ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను నిర్వహించడంలో మీ జన్యుశాస్త్రం పెద్ద పాత్ర పోషిస్తుంది.

జుట్టు పొడవును గణనీయంగా పెంచడంలో సహాయపడే కొన్ని నిరూపితమైన మార్గాలు ఉన్నాయి. ఈ ప్రభావవంతమైన పద్ధతులు చాలా చవకైనవి మరియు ఎటువంటి దుష్ప్రభావాలు లేవు. చాలా మందికి సరైన పోషకాహారం అందకపోవడం మరియు దెబ్బతినడం వల్ల సహజమైన జుట్టు పెరుగుదల కుంటుపడుతుంది.

హెయిర్ మాస్క్ మరియు ఆయిల్ మసాజ్ హెయిర్ మాస్క్ మరియు ఆయిల్ మసాజ్ ఉపయోగించడం జుట్టు పెరుగుదలను పెంచడానికి రెండు ముఖ్యమైన విషయాలు. ఆయిల్ మసాజ్ జుట్టు మూలాలకు రక్త ప్రసరణను పెంచుతుంది మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. కొబ్బరి నూనె, బాదం నూనె, రోజ్మేరీ నూనె మరియు జోజోబాతో సహా మీరు దీని కోసం ఏ రకమైన నూనెనైనా ఎంచుకోవచ్చు. మసాజ్ చేసిన తర్వాత, గోరువెచ్చని నీటిలో ముంచిన టవల్ తో మీ జుట్టును చుట్టండి. ఇది మీ స్కాల్ప్ నూనెను త్వరగా పీల్చుకోవడానికి సహాయపడుతుంది. జుట్టు పెరుగుదలను పెంచడానికి హెయిర్ ప్యాక్ మరొక మార్గం. జామకాయ, ఉల్లిపాయ రసం, మెంతి గింజలు, తేనె, నిమ్మకాయ, అవకాడో మొదలైన వాటిని ఉపయోగించి మీరు ఇంట్లోనే హెయిర్ ప్యాక్‌ని సిద్ధం చేసుకోవచ్చు.

క్రమం తప్పకుండా తలస్నానం చేయాలి నూనె వాడకం తర్వాత రెండవ అతి ముఖ్యమైన భాగం రెగ్యులర్ వాషింగ్. ప్రతిరోజూ మీ జుట్టును కడగడం ద్వారా, మీరు ఆరోగ్యకరమైన మరియు శుభ్రమైన జుట్టును పొందుతారు. మీ తలపై ఉండే నూనె గ్రంథులు సెబమ్‌ను ఉత్పత్తి చేస్తాయి, ఇది జుట్టు పెరుగుదలను నిరోధిస్తుంది. కాబట్టి మీ జుట్టును రెగ్యులర్ వ్యవధిలో కడగాలి మరియు ఎల్లప్పుడూ సహజమైన షాంపూలు మరియు కండీషనర్లను ఉపయోగించండి. అదే సమయంలో, అధిక జుట్టు కడగడం కూడా ఒక సమస్య. ఇది జుట్టు చిట్లడానికి దారితీస్తుంది.

హెయిర్ వాష్ వాటర్ జుట్టు పెరుగుదలకు, మీరు తీసుకునే నీరు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వేడి నీరు మీ జుట్టు కుదుళ్లను దెబ్బతీస్తుంది మరియు జుట్టు పెరుగుదలను నిరోధిస్తుంది. ఇంతలో, మీరు మీ తలని చాలా చల్లటి నీటిలో కడగడం వలన, అది మీ తలలోని కేశనాళికలను మూసుకుపోతుంది. మీ జుట్టును కడగడానికి సాధారణ నీటిని ఉపయోగించడం మంచిది. ఇలా చేయడం వల్ల మీ జుట్టు ఆరోగ్యంగా మరియు మృదువుగా ఉంటుంది.

సమతుల్య ఆహారం మీ జుట్టు లోపల మరియు వెలుపల పోషణ అవసరం. కాబట్టి సమతుల్య ఆహారం అవసరం. పండ్లు, కూరగాయలు, సోయాబీన్స్, పాలు, చేపలు మరియు చీజ్ వంటి ప్రోటీన్-రిచ్ ఫుడ్స్ చేర్చడానికి ప్రయత్నించండి. జంక్ ఫుడ్స్ మానుకోండి మరియు పుష్కలంగా నీరు త్రాగటం మర్చిపోవద్దు. మీరు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటే అది ఖచ్చితంగా మీ చర్మం మరియు జుట్టు మీద ప్రతిబింబిస్తుంది.

కేశాలంకరణ పోనీటెయిల్స్ వంటి బిగుతుగా ఉండే హెయిర్‌స్టైల్‌లు మీ జుట్టుకు శాశ్వతంగా హాని కలిగిస్తాయి. మీరు రోజూ బిగుతుగా ఉండే కేశాలంకరణను అలవర్చుకుంటే, అది మీ జుట్టు మూలాలను మరింత వదులుగా మరియు విరిగిపోయేలా చేస్తుంది. మీరు బిగుతుగా ఉండే హెయిర్‌స్టైల్‌ని అవలంబించిన ప్రతిసారీ అది జుట్టును బలహీనపరుస్తుంది మరియు జుట్టు రాలడానికి కారణమవుతుంది.

వేడిని నివారించండి వేడి మన జుట్టును దెబ్బతీస్తుందనే విషయం అందరికీ తెలిసిందే. అధిక వేడి జుట్టుకు బలాన్ని ఇచ్చే కెరాటిన్ ప్రోటీన్లను దెబ్బతీస్తుంది. ఇది లోపలి నుండి తేమను తగ్గిస్తుంది మరియు తత్ఫలితంగా, జుట్టు యొక్క బలాన్ని తగ్గిస్తుంది. కాబట్టి, మీ జుట్టు వేగంగా పెరగాలంటే, మీ జుట్టు సహజంగా పెరగడం ఉత్తమం. వేడి స్టైలింగ్ సాధనాలను నివారించండి.

జుట్టును క్రమం తప్పకుండా కత్తిరించండి మీ జుట్టును క్రమం తప్పకుండా కత్తిరించండి. చాలా మంది హెయిర్‌స్టైలిస్ట్‌లు కనీసం మూడు నెలలకు ఒకసారి మీ జుట్టును కత్తిరించుకోవాలని సిఫార్సు చేస్తారు. ఇలా చేయడం వల్ల మీ జుట్టు పెరుగుదల బాగా పెరుగుతుంది మరియు మీ జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది.

## నెయ్యి అసలైందా..నకిలీదా తెలుసుకునేందుకు మూడు కచ్చితమైన చిట్కాలు



నెయ్యి ఆరోగ్యానికి చాలా మంచిది. ప్రోటీన్లతో పుష్కలంగా ఉండే నెయ్యితో..రోగ నిరోధక శక్తి గణనీయంగా పెరుగుతుంది. మరి మార్కెట్‌లో లభించే నెయ్యిలో..ఏది అసలు..ఏది నకిలీ ఎలా గుర్తించడమనేది సమస్యగా మారింది. అసలు, నకిలీ ఎలా గుర్తించాలో తెలుసుకుందాం..

ఒరిజినల్ నెయ్యి అనేది ఆరోగ్యానికి చాలా మంచిది. అంతేకాదు..శరీరాన్ని ఫిట్‌గా ఉంచేందుకు కీలకపాత్ర పోషిస్తుంది. అందరికీ ఇంట్లో నెయ్యి తయారు చేసుకోవడం సాధ్యం కాకపోవచ్చు. కానీ మార్కెట్‌లో లభించే నెయ్యిలో కల్తీ చాలా ఉంటోంది. ఏది అసలైన నెయ్యి..ఏది నకిలీ అనేది గుర్తించగలగాలి. ఎలా తెలుసుకోవడం ఇదే ఇప్పుడు అసలైన ప్రశ్న. అది తెలుసుకోగలిగితే..ఆరోగ్యానికి చాలా మేలు చేకూరుతుంది. మార్కెట్‌లో లభించే నెయ్యిలో అసలు, నకిలీ ఏదనేది ఎలా తెలుసుకోవాలో తెలుసుకుందాం..

1. నీళ్ల ద్వారా నెయ్యి అసలైందా కాదా అనేది తెలుసుకోవచ్చు. ఓ గిన్నెలో నీళ్లు తీసుకుని..అందులో 2-3 చుక్కల నెయ్యి వేయాలి. నెయ్యి గిన్నెలో కింద ఉండిపోతే అది నకిలీ అని అర్థం చేసుకోవచ్చు. అదే నెయ్యి పైనే ఉంటే అసలైందని అర్థం.

2. చేతిలో నెయ్యి తీసుకుని..గుర్తించవచ్చు. కొద్దిగా నెయ్యిని మీ చేతిలో తీసుకుని 5-6 నిమిషాలుంచాలి. తరువాత వాసన ఇంకా ఘుమఘుమలాడుతుంటే అసలు నెయ్యి అని అర్థం. లేదా కాస్త విచిత్రమైన వాసన ఉంటే మాత్రం నకిలీదిగా గుర్తించవచ్చు.

3. నెయ్యిని ఉడికించడం ద్వారా కూడా అసలు, నకిలీ ఏదనేది తెలుసుకోవచ్చు. 1-2 స్పూన్ల నెయ్యిని ఉడికించాలి. ఆ తరువాత ఓ 24 గంటలు విడిగా ఉంచేయాలి. మంచి సువాసనతో పాటు గింజలు గింజలుగా ఉంటే అసలు నెయ్యి అని అర్థం. వాసన బాగాలేకపోతే నకిలీ నెయ్యిగా గుర్తించవచ్చు.

# సలాడ్ ఇలా చేస్తే.. ఆరోగ్యానికి మంచిది కాదు..!



సలాడ్ తింటే ఆరోగ్యానికి మంచిదని చాలామందికి తెలుసు. మన శరీరానికి విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ పుష్కలంగా అందించడానికి.. సలాడ్స్ పర్ఫెక్ట్ మార్గం అని చెప్పాలి. అయితే అన్ని సలాడ్లు ఆరోగ్యకరం కాదని నిపుణులు చెబుతున్నారు. కొన్ని సలాడ్లు తింటే ఆరోగ్యానికి హాని కలుగుతుందని హెచ్చరిస్తున్నారు. కొంతమంది సలాడ్ తయారుచేసేప్పుడు కొన్ని తప్పులు చేస్తుంటారని నిపుణులు అంటున్నారు. దీని వల్ల సలాడ్‌లోని పోషకాలు పోతాయని.. అవి తింటే ఆరోగ్య పాడయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. మీరు పర్ఫెక్ట్, హెల్తీ సలాడ్ తయారు చేయడానికి ప్రముఖ ఆయుర్వదే డాక్టర్ డింపుల్ జాంగ్ కొన్ని సూచనలు చేశారు.

**సలాడ్ పచ్చిగా తింటున్నారా..?** పచ్చి సలాడ్‌ను ఎంజాయ్ చేయాలంటే.. జీర్ణవ్యవస్థ స్ట్రాంగ్‌గా ఉండాలని అన్నారు. కానీ, అందరి జీర్ణ వ్యవస్థ స్ట్రాంగ్‌గా ఉండదని.. పచ్చి కూరలతో చేసిన సలాడ్ తింటేస కడపు సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. కడుపు ఉబ్బరం, ఎసిడిటీ, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. సలాడ్ పచ్చిగా తింటే జీర్ణశక్తిపైనా ప్రభావం పడుతుంది. జీర్ణశక్తి తక్కువగా ఉన్నవారు పండి పండ్లు, వేడి ఆహారం మాత్రమే తీసుకోవాలని ఆయుర్వేదం సూచిస్తుంది. దోసకాయ, క్యారెట్ పచ్చిగా తిన్నా ఎలాంటి హాని జరగదని అన్నారు.

సలాడ్‌లో ఆకుకూరలు వేస్తుంటే.. వాటిని ఉడకబెట్టాలని డా. డింపుల్ జాంగ్ అన్నారు. ముఖ్యంగా కాలే, పాలకూర పచ్చిగా తింటే.. ఇరిటేటబుల్ బౌల్ సింద్రోమ్‌ను ప్రేరేపిస్తాయని చెప్పారు. కొంతమందికి ఆకుకూరలు పచ్చిగా తింటే.. కడుపు ఉబ్బరం, గ్యాస్, కడుపు ఇన్ఫెక్షన్స్ వంటి సమస్యలు వస్తాయన్నారు. మొక్కలు, మనుషుల మాదిరిగానే వాయువును విడుదల చేస్తాయని.. వాటిని కచ్చితంగా ఉడకబెట్టాలని డా. డింపుల్ చెప్పారు. ఆకుకూరలు ఉడకబెట్టి తింటే.. శరీరం వాటిలోని పోషకాలును ఎక్కువగా గ్రహిస్తుంది.

**కూరగాయలు, పండ్లు కలిపి తినొద్దు..** సలాడ్‌లో కూరగాయలు, పండ్లు కలిపి తినడం చాలా మందికి అలవాటు ఉంటుంది. కూరగాయలు, పండ్లు కలిపి తినొద్దని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వీటిని జీర్ణం చేయడానికి.. మన లివర్ రెండు రకాల ఎంజైమ్‌లు విడుదల చేస్తుంది. కూరగాయుల జీర్ణం కావడానికి 6 గంటలు అవసరం, పండ్లు 3 గంటల్లో జీర్ణం అవుతాయి. ఈ వ్యత్యాసం కారణంగా, కడుపు సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

**సలాడ్ ఎప్పుడు తినాలి..** సలాడ్ మధ్యాహ్నం సమయంలో తింటే.. మంచిదని డా.డింపుల్ జాంగ్ అన్నారు. మధ్యాహ్నం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయని, దీని వల్ల జీర్ణశక్తి ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ఈ సమయంలో సలాడ్ జీర్ణం కావడానికి పెద్దగా ఇబ్బంది ఉండదని అన్నారు. సలాడ్ ఎప్పుడూ ఫ్రెష్‌గా తినాలని డా.డింపుల్ జాంగ్ సూచించారు. గంటకంటే ఎక్కువ సేపు నిలవ ఉంచితే.. దానిలో పోషక విలువుల తగ్గిపోతాయి.

# గడప గడపకు ప్రజా సంక్షేమాన్ని అందజేస్తూ ఉన్న ఏకైక ప్రభుత్వం వైసిపి

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** :కాసాపేట సచివాలయం పరిధిల ఈరోజు ఉదయం అదే గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలను వారి గడప వద్దనే నేరుగా కలుసుకుని వారు పొందిన సంక్షేమ పథకాలను తెలియచేస్తూ, భవిష్యత్లో కూడా ప్రజలకు ఇంకా మరెన్నో సేవలు అందించేందుకు ప్రజలందరూ కూడా తప్పకుండా సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ని దీవించి గెలిపించుకోవాలి అని కోరుతూ వారి వద్ద నుంచి ఆశీర్వాదములు తీసుకున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు సీతానగరం రూరల్: కాసాపేట సచివాలయం పరిధిలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో ఈరోజు అదే గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లతో పాటు కలిసి చేపట్టిన ఎమ్మెల్యే కి గ్రామ సర్పంచ్ తేలు దనుంజయమ్మ, సత్యం మాస్టారు దంపతులు, సీనియర్ నాయకులు తెంటు వెంకట అప్పల నాయుడు, తెలు శ్రీనివాసరావు, కోపరిటివ్ ప్రెసిడెంట్ ధనుంజయ్, గ్రామ నాయకులు ఆధ్వర్యంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు అందరూ ఎమ్మెల్యే గారికి పూల మాలలు వేసి సాదర స్వాగతం పలికి ప్రధాన వీది వద్ద నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను ఎమ్మెల్యే చే ఘనంగా ప్రారంభం చేయడం జరిగినది.

ఎమ్మెల్యే ప్రతీ గడప గడపకు వెల్లి కుటుంభంలో గల సభ్యులను అందరినీ బాగున్నారా అని ఆప్యాయంగా




పలకరించి మన గౌ, సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి గారు తమ ఇంటికి తనను పంపించారు అని సీఎం నాయకత్వంలో మన ప్రభుత్వం చేస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా తమ కుటుంబాలకు చేకూర్చిన ప్రయోజనాలను తెలియ చేయడంతో పాటు మీరు పొందిన లబ్ధి మొత్తాన్ని మరొకసారి గుర్తు చేస్తూ మీరు ఈ మూడేళ్ల కాలంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా పొందిన వివరాలతో గౌ, సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి గారు సంతకంతో కూడిన కరపత్రాన్ని, బుక్ లెట్ను స్వయానా మీకు అందజేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే గారు ప్రజలకు తెలియ చేయడంతో పాటుగా కుటుంబంలో ఇంకేవరైన అర్హత కలిగి ఇంకేమైనా పథకాలు అందటం లేదా అన్న విషయం కూడా అడిగి తెలుసుకుని వాటికి పరిష్కారం కొరకు అధికారులకు ఆదేశించడంతో పాటు అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ తప్పకుండా అర్హులను చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రజలందరికీ ఎంతగానో మేలు చేస్తున్న గౌ, సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి గారిని మీరంతా మనస్ఫూర్తిగా దీవించాలి అని ఎమ్మెల్యే కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రతీ గడపనా ఆడపడుచులు నుదుటిన కుంకుమ బొట్టు పెడుతూ నిండు మనసుతో ఆశీర్వదించడం జరుగుతున్నది.

ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల ఎంపీపీ బలగ రవనమ్మ, జెడ్పీటీసీ మామిడి బాల్జీ, పార్టీ అధ్యక్షులు బి శ్రీరాములు నాయుడు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పోల ఈశ్వర నారాయణ, మండల వైసీపీ సీనియర్ నాయకులు బొంగు చిట్టి రాజు, నడిమింటి రామకృష్ణ, కే రత్నాకర్, ఎక్స్ జెడ్పీటీసీ అంబటి కృష్ణం నాయుడు, వివిధ గ్రామాల సర్పంచ్లు సిరికి మహేష్, గునూపూరు అన్నం నాయుడు, అధికారి నారాయణరావు, కుర్మాన శ్రీను, అల్లు తిరుపతి నాయుడు, బొంగు భాస్కరరావు, బొత్స ఉమామహేశ్వరరావు, గుజ్జల దాసు, యాళ్ల వెంకట్ నాయుడు, ఎంపీటీసీ సభ్యులు పాటూరు సత్యనారాయణ, జీ శంకర్రావు, స్టేట్ డైరెక్టర్ ఎస్ తిరుపతి రావు, మండల అధికారులు ఎంపిడిఓ ఏంఎల్ఎన్ ప్రసాద్, ఏంఈఓ సూరి దేముడు, ఏపిఏం శ్రీరాములు, ఏపిఓ నాగలక్ష్మి, హౌసింగ్ ఏఈ జానకీరామ్, అర్డబల్యుఎస్ ఏఈ పవన్ కుమార్, వివిధ గ్రామాల వైసీపీ సీనియర్ వెలమల దానబాబు, ఎగిరెడ్డి గోపాల్ నాయుడు, మండల త్రినాథ, శాస్త్రి, రాంబాబు, బి గౌరీ నాయుడు, డి సింహాచలం, బి సత్యన్నారాయణ, పి అచ్చుత, డిసిఏంఎస్ డైరెక్టర్ శ్రీకాంత్, వివిధ గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని,109 జి ఓ ను వర్తింపజేయాలని సోమవారం సిఐటియు పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు గొర్లి వెంకటరమణ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు పార్వతీపురం ఎఫ్ఎసి మున్సిపల్ కమిషనర్ ఆనంద కుమార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గొర్లి వెంకటర మణ మాట్లాడుతూ! సమస్యల పరిష్కారం కావాలనే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జేఏసీతో చర్చలు జరిపిందని కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఆ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఇందులో భాగంగా 109 జీవో వర్తింపచేయాలని, కార్మికులందరికీ హెల్త్ అలవెన్స్ తో కూడిన 21000 జీతం ఇవ్వాలని, కాంట్రాక్ట్ మేస్త్రీలకు డ్రైవర్లకు ఇంజనీరింగ్ సిబ్బందికి 109 జీఓ వర్తింపచేయాలని,జేఏసీతో జరిపిన చర్చల్లో మినిట్స్ విడుదల చేయాలని,కార్మికులందరికీ సబ్బులు నూనెలో ఇవ్వాలని, 60 సంవత్సరములు దాటిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని,ఆప్కాస్ విధానంలో పనిచేస్తు చనిపోయిన వారి కుటుంబ సభ్యులకి ఉద్యోగం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిర్మల చిన్నమ్మలు, శివ ,వరదరాజు, మల్లేష్, సత్తిరాజు, గుంప స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో ఘనంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయం నందు ఆషాడ బహుళ ఏకాదశి పురస్కరించుకుని భక్తుల సహాయ సహకారాలతో స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ప్రొద్దుటూరు కి చెందిన వింజరపు అనంతలక్ష్మి సూర్యకుమారి కుటుంబ సభ్యుల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో. ముందుగా విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం మండపారాధన లగ్నాష్టక చూర్ణిక మహాసంకల్పం తదితర వేదమంత్రాలతో మాంగళ్య ధారణ గావించారు వాకాడ సతీష్ ఆలయ అర్చకులు విజయ జనార్ధనాచార్యులు పూజాధికాలు నిర్వహించగా కార్య నిర్వహణ అధికారి సిహెచ్ వి రమణమూర్తి స్థానిక శ్రీ విద్యా గణపతి నవరాత్రి మహోత్సవ భక్త బృందం సభ్యులు స్థానిక బ్రాహ్మణ మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# స్పందనకు వినతుల వెల్లువ



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధిక సంఖ్యలో అర్జీలను అందజేశారు. 130 దరఖాస్తులు అందగా ఎక్కువగా సదరం సర్టిఫికెట్లు మంజూరు చేయాలని, పట్టాదారు పాస్ పుస్తకాలు సరిచేయాలని, ఉపాధి అవకాశాలు వినతులు అందజేశారు. ఇన్చార్జి కలెక్టర్ ఓ. ఆనంద్, డి ఆర్ ఓ జల్లేపల్లి వెంకట రావు, సబ్ కలెక్టర్ భావన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. స్పందన వినతులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

గ్రామంలో తాగునీటి సమస్య వలన తీవ్ర ఇబ్బంది పడుతున్నందున గ్రామీణ మంచి నీటి పథకం ఏర్పాటు చేసి ఇంటింటికి కొలాయిలు ద్వారా తాగునీటి సౌకర్యం కల్పించాలని సాలూరు మండలం కురుకుంటి గ్రామానికి చెందిన కూరపాపు శ్రీకాంత్ కుమార్ దరఖాస్తు చేసుకున్నరు.

పార్వతీపురం నుండి తురకల నాయుడు వలస లఖన పురం మీదుగా బస్ సర్వీసులను పునరుద్ధరించాలని పెద్దబుడ్డిది గ్రామంలో నైట్ హాల్ట్ నిలిపెలా, పార్వతీపురం నుండి జియ్యమ్మ వలస వరకు బస్ సర్వీసులును రోజుకు ఐదుసార్లు నడపాలని తురక నాయుడు వలస గ్రామానికి చెందిన పి. నాగమణి దరఖాస్తు అందజేశారు.

కురపం మండలం కిచ్చడా గ్రామ పంచాయతీ నిధులు వినియోగంలో అవక తవకలు జరిగినందున సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని అదే గ్రామానికి చెందిన గొర్లి చంద్రశేఖర్ రావు ఫిర్యాదును అందించారు.

కోనేటి చెరువు లో పడ్డ గండిని పూడ్చేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు జరిపించి చెరువు దిగువున ఉన్న సుమారు 20 ఎకరాల ఆయకట్టు నష్టపోకుండా ఆదుకోవాలని మక్కువ మండలం చెముడు గ్రామానికి చెందిన లబ్బి పాత్రుని శివన్నమూర్తి వినతి పత్రం అందజేశారు.

నూతన విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలాలను విలీనం చేసే చర్యలను ప్రభుత్వం చేపడుతుందని తద్వారా పిల్లల చదువులు దూరం అవుతారని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని పాఠశాలాల విలీన ప్రక్రియను రద్దు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మాజీ ఎమ్మెల్సీ సభ్యులు జి.సంధ్యారాణి ఆర్జీ అందజేశారు.

అంటువ్యాధులు ప్రబలకుండా గిరిజన ప్రాంతాల్లోని అన్ని మండలాల పి హెచ్ సి పరిధిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, గిరిజన హాస్టల్ లో ఏఎన్ఎం లను నియమించి సరిపడిన మందులు అందుబాటులో ఉంచాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ కార్యదర్శి ఆర్.వేణు వినపత్రం అందజేశారు.

కొమరాడ మండలం చిన్న మార్కండ పుట్టి గ్రామానికి చెందిన కే.సుజాత మా ఇంటి అనుసరించి కుమ్మరి వాళ్లు కుండలు తయారు చేయడం వలన వచ్చిన పొగ కాలుష్యం వలన అనారోగ్యానికి గురౌతున్నామని, నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టి డి పి నాయకులు మజ్జి కృష్ణ మోహన్ పుట్టినరోజు వేడుకలు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ నాయకులు మజ్జి కృష్ణమోహన్ పుట్టినరోజు వేడుకలు పార్వతీపురం పట్టణంలో ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయం మాజీ ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే, పార్టీ నాయకులు కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మధ్యాహ్నం పాత బస్టాండ్ పార్వతీపురం ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సి ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పాత బస్టాండ్ లో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నాకు టి డి పి నాయకులు ఉదయభాను, దొగ్గ మోహనరావు, బార్నానా సీతారామ్, కోలా బాబు,తెలుగుదేశం అభిమానులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు ని కలిసిన రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చన్నాయుడు ని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి,87 వార్డు కార్పొరేటర్ బొండా జగన్ సోమవారం మర్యాదపూర్వకంగా శ్రీకాకుళం లో ఆయన స్వగృహం లో కలిశారు. దుశ్శాలువా తో ఆయన్ని సన్మానించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చన్నాయుడు మాట్లాడుతూ నిత్యం ప్రజలు కోసం పాటుపడి పార్టీ బలోపేతం కి కృషి చేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో సింహాద్రి ప్రాపర్టీస్ అధినేత సిగిలపల్లి రవి, డీవీ అప్పారావు, దుగ్గపు దానప్పలు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కళాశాల లో మహిళా ఉపాధ్యాయులు నే నియమించాలి

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** గిరిజన బాలికల గురుకుల పాఠశాల,కళాశాలలో మహిళా ఉపాధ్యాయులనే నియమించాలని గిరిజన సంక్షేమ సంఘం నాయకులుతాడంగి సాయిబాబు పాలక రంజిత్ కుమార్ కోరారు.ఈమేరకు కలెక్టర్ కార్యాలయంలో జరిగిన"స్పందన"లో జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.కురుపాం గిరిజన గురుకుల పాఠశాలలో పనిచేసే మహిళాలి లిఉపాధ్యాయులను కొమరాడ బాలుర పాఠశాలకు బదిలీ చేయడం. అక్కడ పనిచేసే పురుష ఉపాధ్యాయులను కురుపాం బాలికల గురుకుల పాఠశాలలో నియమించడం సరైన చర్య కాదని జాయింట్ కలెక్టర్ కు తెలిపారు.తక్షణమే ఆ నియామకాలు రద్దు చేయాలని కోరారు.జీవో నెంబర్ 31 కి విరుద్ధంగా జరిగిన ఈ చర్యలపై హైకోర్టు ను ఆశ్రయిస్తామని వినతిపత్రం లో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ముగ్గురు జిల్లా అధికారులకు షోకాజ్ నోటీసులు



**శ్రీకాకుళం:** సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందనలో అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. విజయ సునీత ఉన్నారు. స్పందన కార్యక్రమం హాజరు కాని డ్వామా పీడి, మత్స్య శాఖ జెడి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జిల్లా అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. ప్రతీ సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు.రీ ఓపెన్, బియాండ్ ఎస్ఎల్ఎ లో పెండింగ్ లో లేకుండా చేయాలన్నారు. 65 రీ ఓపెన్ లో ఉన్నాయని ఇందులో రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపాల్టీ, సమగ్ర శిక్ష, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఎక్సైజ్, పోలీసు శాఖ, తదితర శాఖలలో పెండింగ్ ఉన్నాయని, వాటిని తక్షణమే పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు.స్పందన పోర్టల్ లో పెండింగ్ లో ఏమీ లేవని ఈ విధంగానే కొనసాగించాలన్నారు. విద్యా శాఖ, సమగ్ర శిక్ష, గురుకులాలకు సంబంధించి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, పంచాయతీ రాజ్, గృహ నిర్మాణ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ, మున్సిపల్ కార్పొరేషన్, ఇరిగేషన్, , తదితర శాఖల సమస్యలు పై 379 అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి, డిఆర్డిఎ పిడి శాంతి శ్రీ పాల్గొన్నారు. స్పందన కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన భూములపై అటవీశాఖ అధికారుల పెత్తనం అన్యాయం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** గిరిజన ప్రజలు సాగుచేసు కుంటున్న భూములపై అటవీశాఖ అధికారులు పెత్తనం చెలాయించడం అన్యాయమని సీపీఐ( ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా అధ్యక్షులు భాస్కర రావు ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి. సంఘం ఆధ్వర్యంలో బాధిత గిరిజనులతో కలిసిఆయన కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..పార్వతీపురం మన్యం జిల్లా, వీరఘట్టం మండలం, చిన గోరా గ్రామానికి చెందిన కొంత మంది గిరిజనులు గత 50 ఏళ్లుగా కొంత భూమి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని , ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వారికి అటవీ హక్కు దారుని పాసు పుస్తకాలు కూడా మంజూరు చేసిందని, అయితే ఇటీవలే ప్రత్తి మొక్కలు వేసుకుంటే సాగు చేసుకుంటున్న వారి భూమిలో అటవీ అధికారులు పెత్తనం చెలాయిస్తు టేకు మొక్కలు వేసేందుకు సిద్ధ పడుతున్నారని అన్నారు. కావున కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పందించి, వారి భూములను వారు సాగు సాగు చేసుకునేందుకు ఏ ఒక్కరూ అడ్డుపడకుండా చర్యలు చేపట్టి అమాయక గిరిజన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ( ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి. సంఘం,పాలకొండ డివిజన్ కార్యదర్శి బి. వి. రమణ , బిడ్డకి సుశీలాదేవి, శకుంతల, కొండ గౌరి భారతి, చిన్నమ్మ , కిమిడి చంటి, బి. గోవిందమ్మ తదితర గిరిజన రైతులు పాల్గొన్నారు.

# మెగా మెడికల్ క్యాంపుకు అనూహ్యస్పందన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి శ్రీ చౌడీశ్వరీ దేవాంగ సంక్షేమ సంఘం అనకాపల్లి పర్యవేక్షణ లో ఉచిత మెడికల్ క్యాంపు విశాఖ జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం మరియు ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్, కిమ్స్ మెడికల్ క్యాంపు విశాఖ సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ ఆర్థిక సహాయం తో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. శిబిరంలో మోకాళ్ళ నొప్పులు గుండె మరియు కంటికి సంబందించిన అన్ని పరీక్ష లు డాక్టర్లు వాసు బాబు యోగానంద నిర్వహించారు. ఈ శిభిరం లో 200మంది పాల్గున్నారు. ఈ కార్యక్రమం లో విశాఖ జిల్లా అధ్యక్షులు ఉప్పు సత్యన్నారాయణ కార్యదర్శి కాలేపు శివ, కూర్మా మధు , వైస్ ప్రెసిడెంట్ చల్ల నాగేశ్వర్రావు, మావూరి రామారావు, కొండపల్లి చంద్ర మౌళి, రాష్ట్ర దేవాంగ సంఘం కోశాధికారి కనకరాజు, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ వీరేంద్ర, హ్యూమన్ రైట్స్ పార్థ సారధి, మరియుఎ. రమేష్, అనకాపల్లి చౌడీశ్వరీ దేవాంగ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, సెక్రటరీ బూడిద నాగేశ్వరావు, అధ్యక్షులు ఉజ్జి సత్యనారాయణ, పెద్దలు ఉప్పు సాంబమూర్తి,బల్లా నాగభూషణం, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు యర్ర చక్రవర్తి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు రెడ్డి నారాయణ రావు, సంఘ పెద్దలు కాలేపు తాతాజీ,శీలా మానీలు, రొబ్బి చందరరావు, మాణిక్యం రామకృష్ణ,రెడ్డి వరప్రసాద్, రెడ్డి కాశీ విశ్వనాధ్, అల్లక బెన్నయ్య, వేమన సంతోష్, మావూరి అయ్యప్ప,మావూరి సూర్యనారాయణ, బాసిన బాల గురూజీ, చింతల నారాయణ రావు ముప్పన వాసు, అల్లంక శ్రీరామ్మూర్తి,, ఉపాధ్యాయులు, యర్ర శ్రీనివాస చక్రవర్తి, మావూరి శ్రీను, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# భైరవ కోన



**పౌర్ణమి రోజు వెన్నెల కిరణాలు దుర్గా దేవి పై నేరుగా పడే వింతైన ఆలయం**

ఆంధ్రప్రదేశ్ లో నల్లమల అటవీ ప్రాంతంలో శివాలయాలకు కొదువలేదు. ఆ శివాలయం చిన్నదైనా, పెద్దదైనా అక్కడికి వెళ్లిరావటానికి భక్తులు పరవశించిపోతుంటారు. అలాంటి శివాలయాలలో ఒకటి భైరవకోన లో కలదు. శివాలయమే కాదు, పార్వతీదేవి ఆలయం, దేవీదేవతల శిలారూపాలు, గ్రానైట్ శిలలతో చెక్కబడ్డ శివలింగాలు, ఆకాశగంగ ను తలపించేలా జలపాతం, చుట్టూ ఆహ్లాదకరమైన ప్రకృతి ఇవన్నీ కూడా యాత్రికులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. భైరవకోన గురించి మీకు తెలియని కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలను మనం ఇప్పుడు తెలుసుకుందాం. భైరవకోనలో భైరవఆలయమే కాకుండా ఇంకా చాలా ఆలయాలు వున్నాయి.అయితే కొండల నడుమన ఏర్పడిన శిలలతో ఆలయాన్ని రూపొందించిన ఇక్కడ ఆశ్చర్యకరమైన సంఘటనలేంటో ఇప్పుడు చూద్దాం. ఒకే రాతిలో వెలసిన ఎనిమిది శివాలయాలు ఎక్కడున్నాయో తెలిస్తే ఆశ్చర్యపోతారు ? ఎక్కడ వుంది? భైరవకోన, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం -ప్రకాశం జిల్లా - చంద్రశేఖరపురం మండలంలోని కొత్తపల్లి గ్రామం సమీపాన కలదు. కొత్తపల్లి గ్రామం నుండి కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలో భైరవకోన క్షేత్రం కలదు. నెల్లూరు సరిహద్దుల్లో ఈ భైరవకోన అనే పుణ్యక్షేత్రం వుంది.

ఈక్షేత్రంలో బ్రహ్మ, రుద్ర,విష్ణుకుంటలనడుమ ప్రకృతిరమణీయంగా విరాజిల్లే ప్రాంతమే భైరవకోన. ఇక్కడ ఒక రాతిలో మొలచిన 8శివాలయాలు భైరవుని ఆలయాలు ప్రత్యేకతని సంతరించుకున్నాయి. భైరవకోన లో ప్రసిద్ధిగాంచిన శివాలయం కలదు. దేనిని క్రీ.శ. 9 వ శతాబ్దంలో నిర్మించారు.

పల్లవ రాజుల అద్భుత శిల్పకళకు నెలవు ఈ భైరవకోన. కొండల్ని తొలచి గుహాలయాలుగా నిర్మించడం అన్నది అప్పట్లో ఒక గొప్ప అద్భుత కళ. గుహల గోడలపై చెక్కిన శిల్పాలు పల్లవుల శిల్పకళ ను గోచరిస్తుంది. స్థలపురాణం ప్రకారం, కృతయుగం నృసింహాలయంలో ప్రహ్లాదుడు నియమించిన అర్చకుడు భైరవుడు

ప్రహ్లాదుడు చనిపోయాక ఈ గుడిని పట్టించుకొనే నాధుడు లేక పొట్టకూటి కోసం భైరవుడు దారిదోపిడీలకు పాల్పడేవాడు. అందుకు ఆగ్రహించిన నృసింహస్వామి రాక్షసుడు అవ్వమని, తనకంటికి కనిపించకుండా భక్తులు తెచ్చినది ఏదైనా తన ప్రసాదంగా స్వీకరించమని, కలియుగానంతరం మరలా తనను సేవించవచ్చని చెబుతాడు. నాటి నుండి నేటివరకుభైరవుడు భైరవకోనలో పూజలు అందుకుంటున్నాడు. శ్రీ దుర్గ భైరవేశ్వర స్వామి దేవస్థానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా చంద్రశేఖరపురం మండలంలోని అంబవరం కొత్తపల్లి గ్రామానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న భైరవ కోనలో ఉంది.

కృతయుగం నృసింహాలయంలో ప్రహ్లాదుడు నియమించిన అర్చకుడు భైరవుడు ప్రహ్లాదుడు పరమపదించిన తరువాత పట్టించుకొనే వారులేక క్షుద్బాధ భరించలేక దారిదోపిడీలకు పాల్పడేవాడు అందుకు ఆగ్రహించిన నృసింహస్వామి రాక్షసుదవుకమ్మని శపించాడు. తెలిసి చేసినతప్పు కాదని ఆకలి భరించలేక చేసానని పరిహారం శూచించమని భైరవుడు ప్రాదేయ పడటంతో కలియుగాంతం వరకు తనకంటికి కనిపించకుండా తనభక్తులు తెచ్చినది ఏదైనా తనప్రసాదంగా భావించి స్వీకరిస్తూ ఉండమనీ కలియుగనంతరం మళ్లీ తన సేవకు వినియెగించుకుంటానని వరమిచ్చాడు నాటినుంచి భైరవుడు భైరవకోనలో పూజలందుకుంటున్నాడు. ఈ నల్లమల అరణ్యంలో ఎక్కడచూసినా దేవీదేవతల శిలారూపాలే కనిపిస్తుంటాయి. ముఖ్యంగా ఓ కొండలోనే ఎనిమిది ఆలయాలు చెక్కిన వైనం ఎంతో అపురూపంగా అనిపిస్తుంటుంది. ఒకే కొండలో మలిచిన ఎనిమిది శివాలయాలనూ ఏకకాలంలో ఇక్కడ దర్శించుకోవచ్చు. వీటిలో ఏడు దేవాలయాలు తూర్పుముఖంగా, ఒక్కటి మాత్రం ఉత్తర ముఖంగా చెక్కబడ్డాయి.వీటన్నింటిలోనూ గర్భాలయాలూ, వరండాలూ స్తంభాలూ అన్నీ ఆ కొండ రాయితోనే మలచగలగడం విశేషం. శివలింగాలను మాత్రమే గ్రానైట్ శిలలతో చెక్కి ప్రతిష్ఠించారు. అంతేకాకుండా ఒకే రాతిలో మొలచిన 8శివాలయాల్లో 8రూపాలుగా శివాలయాలను మలచారు. ఈ ఎత్తైన భైరవకోనలో కోటొక్కలింగాలు ప్రతిష్ఠించాలని పురాణాలద్వారా తెలుస్తోంది. పూర్వం ఇక్కడ భైరవ,దుర్గ లకు 128ఆలయాలను నిర్మించినట్లు ప్రతీతి.

ఒకే రాతిపై దేవతల చిత్తరువులతోపాటు ఆ దేవతలకు ఆలయాలని కూడా నిర్మించటం అందరికీ ఆశ్చర్యం కలిగించే సంగతి.

భైరవకోనలో 7ఆలయాల మధ్యలో సుమారు 2 అడుగుల లోతున దుర్గాదేవి ఆలయం వుంది. ఇక్కడ కనకదుర్గాదేవి విగ్రహం అద్భుతంగా వుంటుంది.

ఈ విగ్రహం దుర్గమ్మతల్లి,సరస్వతీదేవి, పార్వతిదేవిల ముఖాలతో కనిపిస్తూ భక్తులని అలరిస్తుంది. దుర్గాదేవి ఆలయం కొంచెం క్రిందిభాగంలో సెలయేరు ప్రవహిస్తూవుంటుంది. ఈ సెలయేరు వేసవిలో కూడా ఎండిపోదు. ఈ సెలయేరు ఎప్పుడూ ప్రవహిస్తూవుంటుంది.

ఒకేచోట ముగ్గురుమూర్తులు ఎనిమిది గుహలలో ఒకటి ఉత్తరముఖంగా (మొదటిది), మిగిలిన ఏడు గుహలు తూర్పుముఖంగా ఉంటాయి.

**మొదటిగుహ:** తలపాగా ధరించిన ద్వారపాలకులు ఈ గుహ ప్రధాన ఆకర్షణ. ఉత్తరముఖంగా ఉంటుంది. గర్భగుడికి ఎదురుగా నంది విగ్రహం ఉంటుంది.

**రెండవ గుహ - ఏడవ గుహ** రెండవ గుహ మొదలు ఏడవ గుహ వరకు ఆలయాలన్నీ తూర్పు ముఖంగానే ఉంటాయి. గర్భగుడి అన్నింటిలో గ్రానైట్ తో చెక్కబడిన శివలింగాలను ప్రతిష్టించారు.

ఎనిమిదో గుహ ఎనిమిదో గుహ ప్రత్యేకమైనది. లింగంతో పాటు బ్రహ్మ, విష్ణు బొమ్మలను చెక్కి ఉండటం విశేషం. అమ్మవారిగుడి భైరవకోన క్షేత్రంలో అమ్మవారి గుడి నూతనంగా నిర్మించారు. ఆలయంలో ప్రతిష్ఠించిన విగ్రహం మాత్రం పురాతనమైనది. ఈ గుడి అడవిలో ఉన్నందున ప్రతిరోజూ కాకుండా, శుక్రవారం అర్చిస్తారు. పండుగలు, పర్వదినాలలో ఉత్సవాలు నిర్వహిస్తారు.

అయితే ఎక్కువగా వర్షాలు పడినప్పుడు ఈ సెలయేరు ఎంత వేగంగా ప్రవహించినప్పటికీ ఆలయంలోకి ఒక చుక్క నీరు అనేది కూడా రాకపోవటం అందరినీ ఆశర్యానికి గురిచేస్తోంది.

ఇదే కాకుండా ఇక్కడ లిఇంకో విశేషంలి కూడా వుంది.

పౌర్ణమి అందాలు ప్రతి సంవత్సరం లికార్తీకపౌర్ణమిలి రోజున చంద్రబింబం, అక్కడి ఆలయాలనికి మూడు అడుగుల కింద ప్రవహించే సెలయేటిలో పడి, దుర్గాదేవి విగ్రహం పై పడుతుంది. ఈ అద్భుత దృశ్యాన్ని తిలకించేందుకు భక్తులు ఆ రోజున అధికంగా తరలివస్తుంటారు

ప్రతీఏటా కార్తీకపౌర్ణమి రోజున రాత్రి 7నుండి 9గంటల సమయంలో చంద్రుని కిరణాలు దుర్గాదేవి ఆలయంలోకి నేరుగా ప్రవేశిస్తాయి. ఈ అద్భుతాన్ని చూడటానికి వేలాదిమంది భక్తులు ఈ సమయంలో ఆలయాన్ని దర్శిస్తారు.

జలపాతం భైరవకోన లో కొండల మధ్య నుంచి దూకే జలపాతం యాత్రికులను విశేషంగా ఆకర్షిస్తుంది. ఈ జలపాతం కింద పిల్లలు, పెద్దలు తడుస్తూ ఆనందించవచ్చు. నింగిని తాకేలా వృక్షాలు, పక్షులకిలకిలారావాలు, ఆహ్లాద భరిత వాతావరణం తప్పక ఉత్సాహాన్ని కలిగిస్తాయి.

హెూటల్ సౌకర్యం ఈ క్షేత్రంలో హెూటల్ సౌకర్యం లేదు. రెండు సత్రాలు మాత్రమే నివాసం కోసం ఉపయోగపడుతున్నాయి.

# జీఎస్టీ లెక్కల గురించిన అసలు విషయాలు తెలుసుకుందాం

కేవలం కేంద్ర ప్రభుత్వం మాత్రమే జనంపై పన్నుల భారం మోపుతోందని ప్రాంతీయ పార్టీ, వారి అనుకూల మీడియా జనంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అసలు వాస్తవం ఎంటి తెలుసుకుందాం. మరి చదువురాని వారిలా ఉచిత పథకాల నాయకులు ఏమీ చెపితే అది విని అడ్డగోలు వాదన చెయ్యడం ఆత్మవంచన అవుతుంది.

**జీఎస్టీ వివరణ:**

జీఎస్టీలో రెండు భాగాలు ఉంటాయి.

సీజీఎస్టీ అంటే జీఎస్టీలో కేంద్రానికి వచ్చే వాటా.

ఎస్జీఎస్టీ అంటే జీఎస్టీలో రాష్ట్రానికి వచ్చే వాటా.

దీనిమీద ఒక ఉదాహరణ చెప్పాలి అంటే మనం ఒక వెయ్యి రూపాయల వస్తువు కొనుగోలు చేసాం అనుకోండి. అది 18% జీఎస్టీలో ఉండే వస్తువు అని అనుకుంటే, ఆ వస్తువు మీద అదనంగా 180 జీఎస్టీ పడుతుంది. ఆ వస్తువు ఖరీదు జీఎస్టీతో కలసి 1180 అవుతుంది.

మనం బిల్లు గమనిస్తే వస్తువు ధర 1000 సీజీఎస్టీ 90+ ఎస్జీఎస్టీ 90 కలిపి 1180 మొత్తం బిల్లు అవుతుంది. ఈ సీజీఎస్టీ 90 కేంద్రానికి వెళ్తే, ఎస్జీఎస్టీ 90 రాష్ట్రానికి వెళుంది. పైకి చూడడానికి చెరిసగం పంచుకుంటున్నారనిపిస్తుంది. కానీ వాస్తవం అది కాదు. ఎందుకంటే కేంద్రం వసూలు చేసే (పెట్రోల్ ఉత్పత్తుల మీద సెస్ తప్ప) అన్ని రకాల పనుల్లో మళ్ళీ రాష్ట్రాలకు 42% ఇవ్వాలి.

అంటే పైన చెప్పుకున్న ఉదాహరణలో సీజీఎస్టీలో కేంద్రానికి వెళ్లిన వాటా 90 లో మళ్ళీ 42% రాష్ట్రాలకు వెనక్కి ఇవ్వబడుతుంది. అంటే 90లో 42% అంటే సుమారు 38 మళ్ళీ కేంద్రం రాష్ట్రాలకు వెనక్కి ఇచ్చేస్తుంది. అంటే పైన బిల్లులో చూపిన మొత్తం జీఎస్టీ 180 లో చివరికి ఈ క్రింది విధంగా కేంద్రం మరియు రాష్ట్రాలకు వెళుంది.

90-38= 52 రూపాయలు కేంద్రానికి
90+38 = 128 రూపాయలు రాష్ట్రానికి
మొత్తం జీఎస్టీ 180 లో 128 రూపాయలు రాష్ట్రానికే వస్తాయి.

అంటే ప్రతీ వస్తువు పైన వసూలు చేస్తున్న జీఎస్టీ ప్రతీ రూపాయిలో రాష్ట్రాలకు 71 పైసలు వెళ్తే కేంద్రానికి 29 పైసలు మాత్రం మిగుల్తున్నాయి. కానీ జీఎస్టీ మీద తిట్లు మాత్రం 100% కేంద్రం తింటోంది. ఎందుకంటే ఇటువంటి వాటిపై సమాచారం కోసం సామాన్య ప్రజలు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మీద ఆధారపడతారు.

ప్రజలకు నిజాలు చెప్పవలసిన మీడియా తమ పార్టీల కొమ్ము కాయడానికి నిజాలని తొక్కి పెట్టి లేదా వక్రీకరించిరాస్తున్నాయి లేదా టీవీల్లో చెపుతున్నాయి. అదే నిజమని ప్రజలు నమ్ముతారు. అందువల్లే కేంద్రం చెప్పిన వివరణలు కానీ లేదా మా వంటి వాళ్ళు రాసే ఇటువంటి పోస్టులు కానీ ప్రజలకు చేరడం లేదు.

ఇప్పుడు ఇంటర్నెట్ వచ్చాక ఒక్క మీడియా మీద పడకుండా మనమే నిజాలు తెలుసుకునేందుకు ప్రయత్నించాలి.

ఈ పోస్ట్ తప్పుఅనీ, కేంద్ర సీజీఎస్టీ వాటాలో రాష్ట్రాలకు వాటా రాదు అని చెప్పబోయే మేధావులు అబద్దాల కూతలు కూస్తుంటారు.

కేంద్రానికి వెళ్తున్న పన్నుల వాటాలో, ప్రస్తుతం నరేంద్ర మోడీ ప్రభుత్వం నిజాయితీగా పని చేస్తున్నందున, ఎటువంటి అవినీతి లేకపోవడం వలన లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి, భారత సైన్యం నుండి సామాన్యుని దాకా అవసరం అయిన యుద్ధ విమానాలు, అధునిక అయుధాలు, ఉచిత టీకాలు, ఉచిత బియ్యం, వేల కిలోమీటర్ల హైవేలు, గ్రామాలలో రోడ్లు, మరుగుదొడ్లు, నేరుగా సర్పంచుల అకౌంట్లలోకి నిధులు, వీధి వ్యాపారులకు ఆర్థిక సహాయం, అసంఘటిత కార్మికులకు ఇన్సూరెన్స్ వంటి వందలాది సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

ప్రజల సొమ్మును లక్షల కోట్లు కాజేసిన ఖాంగ్రెస్ పాలకులు, అధికారంలోకి రాక ముందు ఇస్త్రీ అంగీ, ప్యాంటు కూడా లేకుండా లక్షల, వేల కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్న ప్రాంతీయ పార్టీలు, నాయకులు మాత్రం కారుకూతలు కూస్తూ, ప్రజలను మోసం చెయ్యాలని చూస్తున్నారు.

కానీ... ప్రజలకు అన్ని విషయాలు తెలుస్తూనే ఉన్నాయి.

# మహా సహస్రావధాని గరికపాటి

పెంటపాడు మండలం బోడపాడులో గరికపాటి సూర్యనారాయణ, వెంకటరవణమ్మ దంపతులకు 1958 సెప్టెంబరు 15న ఆయన జన్మించారు. గరికపాటి వెంకట నరసింహరావు(నరసింహాచార్యులు) చిన్నప్పటి నుంచి సాహిత్యంపై మక్కువ. పాఠశాల విద్య అనంతరం పెంటపాడు డీఆర్ గోయెంకా కళాశాలలో తెలుగులో బీఏ చేశారు. రాజమండ్రిలో తెలుగు సాహిత్యంపై పీహెచ్డీ చేసారు. అనంతరం గురువు బేతవోలు రామబ్రహ్మం వద్ద సాహిత్యం మెరుగులు దిద్దుకున్నారు. తొలుత తాడేపల్లిగూడెంలోని ఓ ముద్రణ శిక్షణ కేంద్రంలో ఉద్యోగిగా చేరి, అక్కడ నుంచే తెలుగు ఉపాధ్యాయ వృత్తి కోసం దరఖాస్తు చేసుకున్నారు. వరంగల్‌లో తెలుగు ఉపాధ్యాయునిగా చేరారు. అనంతరం కాకినాడలో స్థిరపడ్డారు. కాకినాడలోనే గరికిపాటి జూనియర్ కళాశాలను ప్రారంభించారు. అందులో కష్టనష్టాలను చవిచూశారు. ఆ క్రమంలో బోడపాడులో తనకున్న రెండున్నర ఎకరాల పొలాన్ని అమ్ముకున్నారు. తర్వాత నివాసాన్ని హైదరాబాద్‌కు మార్చి అవధానంలో పట్టు సాధించారు. ఆధ్యాత్మిక ప్రవచనాల్లో రాటు దేలారు. విద్యార్థిగా ఉన్నప్పుడు ఏఐఎసఎఫ్ విద్యార్థి సంఘంలో పనిచేశారు.

కవిత్వం అంటే ఇష్టపడే గరికపాటి తన ఇద్దరు కుమారులకు శ్రీశ్రీ, గురజాడ అని పేర్లు పెట్టుకున్నారు. సాగర ఘోష, మన భారతం పద్య కావ్యాలను ఆయన రాశారు. బాష్ప గుచ్ఛం పద్య కవితా సంపుటికి పేరు ప్రఖ్యాతులు లభించాయి. మా అమ్మ, ఆవాధన శతకం, శతావధాన భాగ్యం, శతావధాన విజయం, కవితా ఖండిక శతావధానం వంటి ఎన్నో రచనలు చేశారు. సాహిత్యంపై పరిశోధనలు కూడా చేశారు. 300కు పైగా అవధానాలు, ఎనిమిది అర్ధశత, శత, ద్విశత అవధానాలు పూర్తిచేశారు. సప్తవర్ణాలు కలిసిన పద్యం, ధార, ధారణ, చమత్కారం, కవిత్వం, సంప్రదాయం, సమస్యాపూరణం అనే ఏడు విశిష్ట లక్షణాలతో అవధాన ప్రక్రియ చేయడంలో గరికపాటిది ప్రత్యేక స్థానం. 1992 మేలో కాకినాడలో 1116 మంది పృచ్ఛకులతో 21 రోజులపాటు 750 పద్యాలు ఏకధాటి ధారణతో మహా సహస్రావధానిగా పేరుపొందారు. 1116 పద్యాలు (5000 పంక్తులు) కలిగిన స్వీయ కావ్యం 'సాగర ఘోష'ను ఎనిమిది గంటల్లో ఏకధాటి మహాధారణ చేసి ప్రపంచ రికార్డు నెలకొల్పారు. 2001లో అమెరికాలో ఎనిమిది కంప్యూటర్లతో అష్టావధానాన్ని నిర్వహించారు. సాగర ఘోష, ధారధారణ, మా అమ్మ, శతావధాన భాగ్యం, అవధాన శతకం తదితర ఎన్నో పుస్తకాలను రచించారు. 'ధారణా బ్రహ్మరాక్షసుడు, 'అమెరికా అవధాన భారతి' తదితర బిరుదులు పొందారు. 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి'లో నవ జీవన వేదం పేరిట ఆయన ప్రతిరోజూ ఉదయం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించేవారు. లెక్కలేనన్ని ప్రసంగాలు, అంతేస్థాయిలో సన్మాన పురస్కారాలు ఆయన పాండిత్యానికి దాసోహం అయ్యాయి.

# ఓబీసీ సాధనకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి : పక్కిదివాకర్



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** కులా అసోసియేషన్ల సభ్యుల సంక్షేమం కొరకు కృషి చేసిన నాడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని, ఇందుకు కూర్మన్నపాలెం శిష్టకరణాలు అసోసియేషన్ శాఖ ఉదాహరణ అని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు వీఎస్. దివాకర్ పక్కీ అన్నారు. కూర్మన్నపాలెం అసోసియేషన్ సభ్యుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఉన్నారని, అయితే పేద వర్గాలకు, ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం ఎంతో సంతృ ప్తినిస్తుందన్నారు.

కూర్మన్నపాలెం అసోసియేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్ర మాలు ఇతర అసోసియేషన్లకు ఆదర్శనీయమన్నారు. సేవలను మరింత విస్తృతం చేసేందుకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. శిష్టకరణాలు ఓబీసీ సాధనకు మా వంతు కృషి చేస్తున్నామని, త్వరలో సాధిస్తామన్నారు. అనంతరం స్టీల్ ప్లాంట్ పూర్వ విజిలెన్స్ అధికారి ఉర్లం ప్రసాద్ మాట్లాడుతూ సభ్యులు ఒకరికొకరు సహకరించుకోవాలని పేర్కొన్నారు. సభ్యులు ఐక్యంగా ఉండాలని, అప్పుడే అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన, సేవా కార్యాక్రమాలు నిర్వహించిన వారికి సత్కరించారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి డి.సత్యారావు, అధ్యక్షుడు గంగవరం గోపి, ప్రతినిధులు డి.శ్రీనివాసపట్నాయక్, శేఖరమంత్రి శ్రీనివాస్, ఎస్. బాబురావు, మురళీకృష్ణ, బలి వాడ బుచ్చిబాబు, ఆంజనేయరావు, గర్భం నాగేశ్వరరావు, కె.రవీంద్ర, డి.కృష్ణ, బా బు పట్నాయక్, బీవీ. కృష్ణ, ఎస్. వరలక్ష్మి, డి.కళ్యాణి పాల్గొన్నారు.

# "గోదావరి వరదలతో బ్రతుకులు చిన్నాభిన్నం"



**ఏలూరు:** జగనన్న పోలవరం ప్రాజెక్టు వల్ల మా బతుకులు చిన్నాభిన్నం అవుతున్నాయి. ప్రతి ఏట గోదావరి నదికి వచ్చే వరదలు మా జీవితాలను చిన్న బిన్నం చేస్తూ బతుకుతున్న జీవత్సల కాలం వెలదీస్తున్నారు. గత ఆరు సంవత్సరాల నుంచి పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి పునరావాస కాలనీలకు తరలిస్తాం అని అధికారులు చెప్పున్నారు తప్ప, ఆచరణలో మాత్రం అమలు చేయటం లేదు. మీరు మా ప్రాంతానికి వస్తున్న సందర్భంగా మా మొర ఆలకిస్తారని, మాకు మీరు ఇచ్చిన హామీలు అమలు పరచాలని వేడుకుంటున్నాం. పోలవరం ప్రాజెక్టు ఆంధ్ర ప్రదేశ్ జీవనాడి , రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని సర్వం కోల్పోతున్న ,త్యాగం చేస్తున్న మాకు ప్రభుత్వం అండగా ఉండి , మా బతుకుల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతమైన విలీన మండలాలలో ప్రతి ఏటా గోదావరి వరదలు ఈ ప్రాంత రైతుల జీవితాల్లో విషాదాన్ని నింపుతున్నాయి. వరదల వల్ల రైతులు వ్యవసాయంలో వచ్చే నష్టాలతో వ్యవసాయం చేయలేక వేరే ఉపాధి వెతుక్కుంటున్నారు. ఈ ప్రాంతం వ్యవసాయ ఆధారిత ప్రాంతం , రైతులు వ్యవసాయం చేయకపోవడం వలన వేలాది మందికి పని దొరక్క పస్తులతోనే కాలం వెలదీయాల్సిన పరిస్థితి. ఇలా జీవిస్తున్న కూడా నిర్వాసితులకు న్యాయం జరగటం లేదు. గత ఎన్నికల సమయంలో పోలవరం నిర్వాసితులకు 10 లక్షల వ్యక్తిగత ప్యాకేజీ , ఎకరాకు 5 లక్షలు తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేస్తాం అని హామీ ఇచ్చారు. ఆ హామీలు ఇంతవరకు అమలు కాలేదు. మా ప్రాంతం పోలవరం ముంపు ప్రాంతం వలన మా కుటుంబంలోని ఆడపిల్లలకు పెళ్లిళ్లు కూడా కానీ పరిస్థితి. పోలవరం ప్రాజెక్టు వల్ల సర్వం కోల్పోతున్న మాకు అన్యాయమే జరుగుతుంది. న్యాయం జరగటం లేదు. గత ఆరు సంవత్సరాలుగా అధికారులు గ్రామాల్లో పర్యటించి జనవరి , ఫిబ్రవరి , మార్చి , ఏప్రిల్ ,మే , జూన్ , జూలై , ఆగస్టు అంటూ కాలం వెలదీస్తున్నారే తప్ప పూర్తి స్థాయిలో నిర్వాహిస్తులకు ప్యాకేజీ ఇచ్చి పునరావాస కాలనీలకు తరలించడం లేదు. అని వాపోతున్నారు.

ఈ నేపద్యం లో నేషనల్ నింబల్ హ్యూమన్ రైట్స్ చేర్మెన్ డాక్టర్ విజయ మోహనరావు వారి బృందం గోదావరి పరివాహక ముంపు గ్రామాలను పర్యటించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని హైదరాబాద్ చేరుకున్నారు. సమస్యలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి దృష్టికి తీసుకెల్లనున్నట్లు తెలిపారు. సీఎం సారు హామీల అమలు పరచండి... ఎన్నికల ముందు పోలవరం నిర్వాసితులకు హామీలు ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి సీఎం అయ్యాక కూడా హామీలు గుర్తు ఉన్నాయని చెప్పిన వైనం నేటికి చాలా మట్టుకు నెరవేర్చినప్పటికి కూడా కొన్ని హామీలు హామీలు లాగానే మిగిలిపోయి ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రతిపక్షాల మాట తప్పు అని ఎద్దేవా చేస్తున్నాయి కానీ నిర్వాసితులు మాత్రం సీఎం సార్ మాట ఇచ్చారు అంటే మడమ తిప్పరు అంటున్నారు.పోలవరం నిర్వసితులు.....:- గోదావరి వరదలు కారణంగా నష్టపోయిన రోజు కుక్కునూరు వేలేరుపాడు మండలాల పోలవరం నిర్వాసితులు బాధలు చూడటానికి సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటన ఖరారైంది ఈ నేపథ్యంలో . సీఎం జగన్మోహన్ రెడ్డి వస్తున్నారు అనే ప్రచారంతో నిర్వాసితులలో గతంలో ఇచ్చిన హామీలకు ఆశలు మరల రేకెత్తించాయి. ఎన్నికల ముందు పాదయాత్ర చేస్తున్న సందర్భంగా ఇప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోలవరం నిర్వాసితుల కష్టాలు, బాధలు చూసి వారు గోడు విన్నారు.2006 నుండి 2012 లో సేకరించిన భూములకు అతి తక్కువ పరిహారం ఎకరాకు రూ.,1,15,000 (లక్ష పదిహేనువేలరూపాయలు )ఇచ్చారు ఆ పరిహారం కాస్త బ్యాంకుల్లో జమ అయ్యేసరికి బ్యాంక్‌లో ఉన్న రైతుల పంట ఋణలను బ్యాంకు లు మినహాయించికున్నాయని పేర్కొన్నారు. రైతులు చేసేదేమీలేక వట్టి చేతులతో ఇంటికి వచ్చారు. ఈ బాధలన్నీ అప్పటి పాదయాత్ర సమయంలో జగన్మోహన్ రెడ్డికి వారి గోడు చెప్పుకోగా దానికి జగన్మోహన్ రెడ్డి స్పందించి నిర్వసితుల చేసిన త్యాగం వెలకట్టలేనిది అని మీకు ఎంత ఇచ్చిన తక్కువే అవుతుందని అధికారంలోకి వచ్చాక మానవతా దృక్పథంతో రైతన్నలకు మరల తక్కువ పరిహారం సేకరించిన భూములకు ఎకరాకు 5 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ ఆరు లక్షల నుండి 10 లక్షలుకు పెంచుతానని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఆనాడే నిర్వాసితులు జగన్ మోహన్ రెడ్డి గారి హామీని నమ్మి తెలంగాణ నుండి విలీనమైన ఏడు మండలాల ప్రజలు పోలవరంలో, రంపచోడవరం నియోజకవర్గాలలో రాష్ట్రంలోనే భారీ మెజార్టీని విజయాన్ని వైయస్ జగన్మోహన్ రెడ్డి కానుకగా ఇచ్చారు. ఇంకేముంది సీఎం అయ్యారు. నిర్వాసితుల కళ్ళల్లో ఆనందం మా కష్టాలన్నీ తీరుతాయని నమ్మకం ఏర్పడింది. కానీ జగన్మోహన్రెడ్డి సీఎం అయి నేటికి మూడు సంవత్సరాలు దాటిన హామీలు హామీ లాగే మిగిలిపోయింది అనివాపోతున్నారు. సంవత్సరం క్రితం సీఎం అయ్యాక కూడా సీఎం హెూదాలో జగన్ మోహన్ రెడ్డి పోలవరం నిర్వాసితులతో హామీలన్నీ గుర్తు ఉన్నాయని గతంలో ఇచ్చిన భూములకు ఐదు లక్షలు ఇస్తానని, ఆర్ అండ్ ఆర్ 10 లక్షలు లక్షలకు పెంచుతానని మరోసారి స్పష్టం చేశారు. నిర్వాసితులు మళ్ళీ ఆనందం ఆనందం కానీ ఇప్పటివరకు హామీల అమలులో లేదు కావున గౌరవ ముఖ్యమంత్రి గారు వేలేరుపాడు పర్యటన భాగముగా అతి సమీపమయినా కుక్కనూర్ మండలమును కూడా పర్యటించి ఇక్కడి ప్రజల కష్టములను సహృదయముతో పరిష్కరించాలని జిల్లా, రాష్ట్ర, నేషనల్ కమిటీస్ ఎకగ్రీవముగా ..పోలవరం ప్రాజెక్ట్ "జాతీయ ప్రాజెక్ట్" కావున కేంద్ర ప్రభుత్వమును ఒప్పించి ముంపు గ్రామాలకు మరియు నిర్వాసితులకు సహాయం అందించాలని విజయమోహనరావు కోరారు.

## టీటీడీ ఛైర్మన్ వై . వీ .సుబ్బారెడ్డి ని పశ్చిమ నియోజకవర్గ మర్యాదపూర్వక కలయిక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల ఇంచార్జి మరియు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి విశాఖపట్నం విచ్చేసి, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎలక్షన్ సమావేశం పాల్గొన్న సందర్భంగా, పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమక్షంలో, పశ్చిమ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది .

## బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో షటిల్ పోటీలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్నేహమాసోత్సవ వేడుకలు భాగంగా ఆదివారం రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ ఈ ఎన్ టి వైద్యులు కాండ్రేగుల విష్ణుమూర్తి పోటీలు ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్నేహితులు దినోత్సవం వేడుకలు బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ ఏడాది కూడా స్నేహ మహోత్సవాలు చేస్తున్న క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పెంటకోట నర్సింగరావు, బుద్ధ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## 20 లక్షల తో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఏపీ ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్. పతివాడ వెంకట లక్ష్మి సోమవారం జగనన్న చేపట్టిన మనబడి నాడు- నేడు కార్యక్రమంలో భాగంగా పదో వార్డు ఎస్పై జి. నగర్ లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరమ్మత్తులు, అభివృద్ధి కోసం కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేసారు. నాడు నేడు ద్వారా 20 లక్షల తో పాఠశాల అభివృద్ధి పనులు చేయనున్నామని చెప్పారు . మొదటి విడతగా నాలుగు లక్షలు విడుదల చేయడం తో మరమ్మత్తు పనులను మొదలు పెట్టారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ , స్కూల్ కమిటీ సభ్యులు , వార్డు అధ్యక్షులు పతివాడ కనక రాజు , హరిబాబు, గోవిందు, వరదరాజు, యుగంధర్, ఆనంద్ ,కృష్ణ పాల్గొన్నారు.

# అంకితభావం, క్రమశిక్షణలతో ఉన్నతస్థితి!



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** యువత అంకితభావం మరియు క్రమశిక్షణలతో మెలిగితే జీవితంలోను, ఉద్యోగ వ్యాపారాల్లోనూ ఉన్నత స్థితికి చేరుకోవచ్చని ఆంధ్రా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఆంధ్రావిశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ లోని పీటర్ డ్రాక్కర్ సెమినార్ హాల్లో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల్లోని కంపెనీ సెక్రెటరీ విద్యార్థుల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కంపెనీ సెక్రెటరీ విద్యార్థులు అంకితభావం మరియు క్రమశిక్షణలతో మెలిగితే తమ వృత్తి మరియు విధి నిర్వహణలో మాత్రమే కాకుండా జీవితంలో కూడా ఉన్నత స్థితిలోకి చేరుకుంటారన్నారు. ప్రస్తుతం దేశంలో కంపెనీ సెక్రటరీ విద్యతో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. కంపెనీ సెక్రటరీల డిమాండ్ కు సరిపడా నిపుణులైన విద్యార్థులు లేకపోవడమే ఈ డిమాండ్ కు కారణమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కంపెనీ సెక్రెటరీస్ పాస్ట్ ప్రెసిడెంట్ నాగేంద్ర మాట్లాడుతూ కంపెనీ సెక్రటరీలు తమ కోర్స్ పూర్తి చేసిన తరువాత పలు కంపెనీల్లో కంపెనీ సెక్రటరీగా ఉద్యోగావకాశాలు మెండుగా ఉంటాయన్నారు. దేశంలో కొన్ని లక్షల కంపెనీలు వుంటే, కేవలం కొన్ని వేల మంది మాత్రమే కంపెనీ సెక్రెటరీస్ ఉన్నారన్నారు. అందుకే ఇది జాబ్ గ్యారంటీ కోర్స్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ పరిధిలో బీకాం ఫస్ట్ ర్యాంకర్ సత్వికకు బంగారు పతకం తోను, సెకండ్ ర్యాంకర్ మేఘనకు, థర్డ్ ర్యాంకర్ లక్ష్మీ ప్రియకు మెరిట్ సర్టిఫికేట్స్ మరియు మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దీపిక గుప్త, భార్గవ, విశాఖపట్నం, అమరావతి, మరియు హైదరాబాద్ కంపెనీ సెక్రటరీ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం




**పాడేరు/చింతూరు, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో గల వరద ముంపు మండలాలైన చింతూరు, ఎటపాక, విఆర్ పురం, కూనవరం మండలాలలో విశాఖపట్నం జీవీఎంసీ పారిశుధ్య కార్మికులు అందించిన సేవలు అద్భుతంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అభినందించారు. వరదల తరువాత పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైందని, గత ఐదు రోజులుగా జివిఎంసి పారిశుధ్య సిబ్బంది అందించిన సేవలతో పారిశుధ్య నిర్వహణ మెరుగు పడిందన్నారు. చింతూరు లో ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి కాలువలలో పేరుకుపోయిన చెత్తను తొలగించటం, వరదలలో కొట్టుకు వచ్చిన చెత్తను తొలగించటంతో పాటు, జెసిబి, ట్రాక్టర్లు వినియోగించి చెత్తను తరలించటం, వెనువెంటనే బ్లీచింగ్ వెద జల్లి దోమలు, ఈగలు వృద్ధి కాకుండా తీసుకున్న చర్యలు ప్రజామోదం పొందాయని కొనియాడారు. ముఖ్యంగా జివిఎంసి పరిధి గాజువాక జోన్ సహాయ వైద్యాధికారి డా. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అతి తక్కువ సమయంలోనే చింతూరు పారిశుధ్యం మెరుగు పడిందన్నారు. ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ డా. జి లక్ష్మీశ కు కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తేదేపా పార్లమెంటరీ సమన్వయకర్త పదవికి వన్నె తెస్తా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీపార్లమెంటరీ టు సమన్వయకర్తగా నియమించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజరపు అచ్చం నాయుడుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం తన స్వగృహంలో ఆమె ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు. పార్లమెంటరీ టు పరిధిలో కాకినాడ, రాజమండ్రి, నరసాపురం, ఏలూరు, అమలాపురం, పార్లమెంటు నియోజకవర్గాలు వాటి పరిధిలో 35 శాసనసభ నియోజకవర్గాలు ఉంటాయన్నారు. పార్టీ తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ పదవికి వన్నెతెచ్చేలా కృషి చేస్తానని త్వరలో ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల్లో కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని, దివాలా తీస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదుకోగల సత్తా ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు మాత్రమేనని అన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించడం ఖాయమని ఆమె జోష్యం చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన మూడేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని అన్నారు . రాష్ట్రం ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని రత్నకుమారి అన్నారు. 2014లో తను తెలుగుదేశం పార్టీలో క్రియాశీల రాజకీయాల్లో చేరానని అప్పటినుండి పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్నానని ఆమె అన్నారు. తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యుడుపీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో తను తెలుగుదేశం పార్టీలో చేరాను అన్నారు. మాజీ శాసనమండలి సభ్యుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకుడు మల్ల సురేంద్ర తనకు తమ వంతు ప్రోత్సాహం అందజేస్తున్నారని ఆమె అన్నారు. పార్టీ సమన్వయకర్తగా తనకు ఈ గౌరవాన్ని కల్పించిన పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు రత్నకుమారిధన్యవాదాలు తెలిపారు

నిమ్మకాయల అలంకరణలో శ్రీ నూకాంబిక అమ్మవారు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన అనకాపల్లిశ్రీ నూకంబిక అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసం ఏకాదశి రోహిణి నక్షత్రం సందర్భంగా అమ్మవారిని నిమ్మకాయలతో అలంకరణ చేశారు. అమ్మవారికి నిమ్మకాయల అలంకరణ శ్రీ నూకాంబిక మాలధారణ సంఘం వ్యవస్థాపకులు పాలిమేర శ్రీను, కొణతాల వాసు, వేగి నాయుడు, యల్లపు ఉమా ఆధ్వర్యంలో జరిగింది. ఆలయం మండపంలో జ్యోతిష్య పండితులు జాడ జగదీష్ శర్మ ఆధ్వర్యంలో పంచ ఘటాలు కు పూజ నిర్వహించి ఆలయ చుట్టూ ఊరేగించారు. అష్ట చాముండేశ్వరి హోమం, అష్ట గ్రంధ దివ్యాభిషేకం, అష్ట పలాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త మల్ల జగప్పారావు పాల్గొని అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమాలు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో బుద్ధ లక్ష్మీ నగేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నెం. eT-SrDME-WAT-227-2022

పని పేరు: రాయగడ స్టేషన్ వద్ద హాల్ట్ కాలంలో CTS క్రింద కోచ్‌లు, ప్లాట్ ఫారం రిటర్న్ రైళ్ళతో పాటు మెకనైజ్డ్ క్లీనింగ్ మరియు వాటరింగ్ చేయుట.

సుమారు పని విలువ: ₹ 1,81,14,424.40, బయానా: ₹ 2,40,600/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 24 నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 23.08.2022న 1500 గంటలకు

పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా ఇచ్చే ఇ-టెండర్లకు సంబంధించి పంపిన మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ప్రకటించిన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయడమైనది.

సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీరు, వాల్తేరు

PR-322/N/22-23


## ప్రజల ఆరోగ్యమే నా ధ్యేయం.. సర్పంచ్ మోటూరు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం రావాడ పంచాయతీ ధర్మరాయుడు పేట గ్రామము లో హెల్త్ సబ్ సెంటర్ వద్ద గ్రామ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో కరోనా బూస్టర్ డోస్ వేక్సినేషన్, గ్రామంలో మలేరియా జ్వరం కారణంగా సోమవారం బ్లీచింగ్ పిచికారి చేయించి ప్రజల ఆరోగ్యమే నా ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో అజేయ్ చంద్ర , హెల్త్ సూపర్ వైసర్ సత్యనారాయణ , వైద్య సిబ్బంది హనుమంతు రావు,అంజలి, సరస్వతీ,కల్యాణి, దేముడమ్మ పాల్గొన్నారు.

## నేటి నుండి కాపీ హౌస్ బిజిలీ మహోత్సవం

### డిప్యూటీ జనరల్ మేనేజర్ జి ఎస్ ఫణి కిరణ్

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా ఈనెల 26 వ తేదీన స్థానిక కాఫీ హౌస్ బిజిలీ మహోత్సవం నిర్వహిస్తున్నామని ఎన్టిపిసి డిప్యూటీ జనరల్ మేనేజర్ జి ఎస్ ఫణి కిరణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేసారు . ఉజ్వల్ భారత్ ఉజ్వల్ భవిష్య వేడుకలు ఏ 2047 బిజిలి మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 25 నుండి 30 వతేదీ వరకు బిజిలి మహోత్సవం ఉత్సవాలు అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించడం జరుగుతోందన్నారు . బిజిలి మహోత్సవం విజయవంతం చేయాలని కోరారు.

# ఆదర్శనగర్ వాసులు కొవ్వొత్తులు ర్యాలీ

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తగరపువలస ఆదర్శనగర్ లో పదిరోజుల క్రితం రోడ్డు మధ్యలో ఉన్న స్థంబాలకు ఉన్న విద్యుత్తు వైర్లు తొలిగించి ఆ పక్కన ఉన్న పెద్ద స్తంభాలకు ఆ విద్యుత్తు వైర్లను అమర్చడం జరిగింది. ఈ క్రమంలో వీధి మొత్తానికి ఇదివరకు ఉన్న ఒకే ఒక్క వీధి దీపం కూడా తొలగించినారు. నెల రోజుల క్రితమే వీధిదీపాల వెలగటం లేదని జీ.వీ.ఎం.సీ. అధికారులుకు ఆ కోలని వాసులు పిర్యాదు చేయటం కూడా జరిగిందని కనీసం స్థంబాలు మార్చాకైనా వీధి దీపాలు వేస్తారని అనుకుంటే ఈ రోజు వరకు ఈ సమస్య పై ఏ అధికారులు స్పందించలేదని ఆ కోలని వాసులు కొంత మంది బీజేపీ 1,2 వార్డు అధ్యక్షులు శ్రీమతి శీరపు రామలక్ష్మి దృష్టికి తీసుకొని వెళ్లగా ఆమె మరియు వారి కార్యకర్తలు కలిసి ఆదర్శనగర్ లో పరిసరాల్లో తిరిగి అక్కడ కోలని వాసులు పడుతున్న ఇబ్బందులను గమనించి శ్రీ జోనల్ కమిషనర్ వారికి ఇదివరకు ఈ విషయం పై వినతిపత్రం సమర్పించాము అని ప్రస్తుతం విధి దీపాలు లేని కారణంగా విషసర్పాలు, వీధి శునకాలు ఎక్కువగా సంచరిస్తున్నాయని కాలినడకన మరియు వాహన చోదకులు ఈ మార్గం గుండా వెళ్ళటానికి భయభ్రాంతులకు గురవుతున్నారని ఎటువంటి ప్రమాదాలు జరగకముందే సమస్య పరిష్కారం చేయాలని బీజేపీ వార్డు అధ్యక్షులు శీరపు రామలక్ష్మి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఆదర్శనగర్ వాసులు ఇప్పటికైనా ఈ చీకటి మార్గానికి విముక్తి కలిగించండి అంటూ కొవ్వొత్తుల ర్యాలీ చేస్తూ ఇప్పటికైనా తగు అధికారులు స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లోబీజేపీ నాయకులు రామలక్ష్మి, మంగవేణి నర్సుబాయి కరుణ ధరణి తోనంగి రాము అప్పలనాయుడు ఆదర్శనగర్ వాసులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ భాదితులకు న్యాయం చేయాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అగ్రిగోల్డ్ భాదితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని అగ్రిగోల్డ్ కష్టమర్స్ మరియు ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.

రాష్ట్రఅసోసియేషన్ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం ఈ సందర్భంగా సిపిఐ నాయకులు వై.ఎస్.భద్రం,కోన లక్ష్మణ కరణం. మాణిక్యాలరావు, మొల్లేటి. గోపాల్ రమణ, మాట్లాడుతూ అధికారం చేపట్టిన 6మాసాలు లేక సాధ్యమైనంత త్వరలో 20 వేలుమించిన ఖాతాదారులందరికి డిపాజిట్లు చెల్లిస్తామని ఎన్నికల పాదయాత్ర సందర్భంగా పలుసభలోవై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిప్రకటించారని కోర్టులో కేసుల విషయం,అగ్రిగోల్డ్ కంపెనీ దొంగల విషయం తాను చూసుకుంటానని కూడాచెప్పి ఇప్పటికి 38 మాసాలు గడిచిన 20వేలు పైన పెద్దమొత్తాలనుఒక్క రూపాయి చెల్లించకపోవడంతోవారి కుటుంబాలు దిక్కుతోచిన స్థితిలో ఉన్నాయి అన్నారు.

రాష్ట్రంలో పలుజిల్లాల్లో అన్యాక్రాంతమవుతున్న అగ్రిగోల్డ్ ఆస్తులనువిషయం పైతక్షణమే విచారణ జరిపించి, అక్రమచర్యలకు పాల్పడుతున్నవారిని సహకరిస్తున్న వారిని వారికిసహకరిస్తున్న సీనియర్ అధికారులపై తగుచర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు.

పై సమస్యపరిష్కారం చేయకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ అసోసియేషన్ నాయకులు ఎన్.పి. రాజు, ఆడారి. మురళీధర్ ,సూరిబాబు, పాలమరశెట్టి. శేషు, జెర్రిపోతుల. దుర్గారావు, అప్పారావు, ప్రకాష్, కొణతాల. శ్రీనివాసరావు, రమణమ్మ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 3 కే వాక్ లో ఉత్సాహంగా పాల్గొన్న వాకర్స్




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆజాది కా అమృత్ మహోత్సవ లో భాగంగా స్వాతంత్రం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు అనేక కార్యక్రమాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలు చేపట్టు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అనకాపల్లికి చెందిన కాండ్రేగుల జగన్నాధ రావు జగన్ ఫిట్నెస్ జిమ్ మరియు స్విమ్మింగ్ పూల్ వారి ఆధ్వర్యంలో 3కే వాక్ (నడక) కార్యక్రమం జగన్ ఫిట్నెస్ జిమ్ అండ్ సిమ్మింగ్ పూల్ నుండి చిన్న నాలుగు రోడ్ల జంక్షన్ వరకు నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.మోహన్ రావు జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు జిమ్ వారు ఏర్పాటు చేసిన టీ షర్టులను సిఐ మోహన్ రావు చేతుల మీదగా పంపిణీ చేశారు. అనకాపల్లి కి చెందిన వివిధ వాకర్స్ క్లబ్ చెందిన సభ్యులు అత్యధికంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు, ఈ కార్యక్రమంలో జగన్ జిమ్ వారు హార్స్ రైడింగ్ తో ముందుకు సాగగా, ఈ కార్యక్రమంలో జగన్ ఫిట్నెస్ జిమ్ అధినేత శ్రీ కాండ్రేగుల జగన్నాధ రావు , జాతీయ వాలీబాల్ క్రీడాకారులు యల్లపు గోవిందా పీలా రమణారావు, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ ఆర్ నారాయణ రావు, కాండ్రేగుల అజయ్, కాండ్రేగుల చందు, జాతీయ వాలీబాల్ రిఫరీ రాపేటి సీతారాం మరియు పట్టణ ప్రముఖులు ఆడిటర్పాల్గొన్నారు. ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని పూర్ణిమ, ఫిట్నెస్ కోచ్ పిట్ట శ్రీను, బాక్సింగ్ కోచ్ శ్రీ లక్ష్మణరావు, టైక్వాండో కోచ్ శ్రీ రమేష్, క్రీడాభివృద్ధి సంస్థ నుండి వేణు కుమార్, పాల్గొన్నారు. క్రీడాకారులు ఉల్లాసంగా ఉత్సాహంగా నడకకు పరుగును జోడించి తమ దేశభక్తికి చిహ్నంగా ఉరకలు వేశారు. రాష్ట్ర ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంత ఉపాధ్యాయుడు కే ఎన్ వి సత్యనారాయణ (పైసా మాస్టర్) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# రాష్ట్రవ్యాప్తంగా 5వేల కోట్లతో అభివృద్ధి పనులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలంలోని తుమ్మపాల గ్రామంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్ సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి జనం పెద్ద ఎత్తున హాజరై ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రతి ఇంట అమర్నాథ్ కు మహిళలు హారతులు పట్టారు. తుమ్మపాలలోని కొత్తపేట వీధిలో సాయిబాబా ఆలయంలో మంత్రి అమర్నాథ్ తొలుత పూజలు నిర్వహించారు .అక్కడ నుంచి కంచర పేట, సంతబయలు, తుమ్మపాల వీధి, అంబేద్కర్ కాలనీ తదితర ప్రాంతాల్లో అమర్నాథ్ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందుతున్న తీరుతెన్నులను ఆయన స్వయంగా పరిశీలించారు.. అలాగే అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులకు వెంటనే ఆ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న అధికారులను మంత్రి ఆదేశించారు. పలు ప్రాంతాల్లో ప్రజలు స్థానిక సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.ప్రతి గ్రామంలోని సచివాలయాన్ని సందర్శించి అక్కడున్న ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలు తెలుసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు. మూడు సంవత్సరాల కిందట ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడానికి అవసరమైన నిధులను ముఖ్యమంత్రి విడుదల చేశారని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు.ప్రతి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు 20 లక్షల రూపాయల చొప్పున కేటాయించారని, అలాగే ప్రతి ఎమ్మెల్యే కు రెండు కోట్ల రూపాయల చొప్పున కేటాయించారని, ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా నెలకు 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలని సిఎం జగన్మోహనరెడ్డి నిర్ణయించారని మంత్రి అమర్నాథ్ తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే 6 నుంచి 8 నెలల్లో 5000 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని మంత్రి అమర్నాథ్ చెప్పారు

కులాలకు, మతాలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న జగన్మోహనరెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని అమర్నాథ్ ప్రజలను కోరారుఈ సందర్భంగా అంబేద్కర్ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం అక్కడే 27 లక్షల రూపాయలతో నిర్మించిన వాటర్ ట్యాంక్ ను మంత్రి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ గారు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ బిశెట్టి వరాహ సత్యవతి, వైస్ ఎంపీపీ విల్లూరి సూరి కుమారి, జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, ఎంపీటీసీలు పంచదార్ల కన్నారావు, అశోక్, కో ఆప్షన్ సభ్యులు పెతకంశెట్టి జోసెఫ్, ఎంపీడీవో చంద్రశేఖర్, తుమ్మపాల గ్రామ సర్పంచ్ తట్టా పెంటయ్య, అన్నపూర్ణ బ్యాంక్ చైర్మన్ పిడి గాంధీ , రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలక రవి, 83వ వార్డు ఇంచార్జ్ జాజుల రమేష్, పిలా బుజ్జి, చిన్న, శరగడం నాయుడు, కళ్యాణ్ చక్రవర్తి, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధిక సంఖ్యలో మహిళలు ,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 17.50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన వెల్‌నెస్ సెంటర్



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** గ్రామాలలో అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, ఆర్థికంగా బలోపేతం చేస్తు గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం మన సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి గారి వైసీపీ ప్రభుత్వం ఎమ్మెల్యే అలజంగి జోగారావు వెల్ నెస్ సెంటర్ భవనం ప్రారంభోత్సవం కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు గారికి పండగ వాతావరణంలో సాంప్రదాయ పద్ధతిలో అపూర్వ స్వాగతం పలికిన గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలుసీతానగరం మండలం ఆర్ వెంకట్ గ్రామపంచాయతీలో ఈటీవీలో 17.50 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించిన డా, వైయస్ అర్ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ భవనం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు గారికి గ్రామ ప్రజలు సాంప్రదాయ పద్ధతిలో అపూర్వ స్వాగతం పలికి గ్రామంలో మీదుగా ఊరేగింపుగా వెల్ నెస్ సెంటర్ వద్దకు చేరుకుని ఎమ్మెల్యే చేతులు మీదుగా నూతన భవనం ప్రారంభోత్సవం చేసి జాతికి అంకితం చేయడం జరిగినది.అనంతరం సెంటర్లో ఎమ్మెల్యే వైద్య అధికారులు, వైద్యుల పర్యవేక్షణలో ఆరోగ్య పరీక్షలు బిపి చేసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరికీ వైద్యం అందించేందుకు మన గ్రామంలోనే ఈ సెంటర్ నీ ఏర్పాటు చేసి ఒక వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మన గౌ, సీఎం వైఎస్ జగన్ గారు ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీటవేస్తున్నారు అని అందులో భాగంగానే లక్షల రూపాయల నిధులతో మన గ్రామంలో ఈ భవనం నిర్మించి ప్రజల ముంగిటనే అధునూతన వైద్య సేవలు అందించడం జరుగుతుందని కావున ప్రజలు అందరూ బాగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపు ఇచ్చారు.

అదేవిధంగా మన గ్రామంలో గతంలో ఎన్నడూ లేనటువంటి అభివృద్ధిని ఈ మూడేళ్ల కాలంలో చేసి చూపడం జరిగినది అని, గ్రామానికి నూతన బిటి రోడ్లు, కాలువలు, సీసీ రోడ్లు నిర్మాణం చేయడం జరిగినది అని అలానే ప్రజల కోరిక మేరకు బస్ షెల్టర్, ఊరిలో సీసీ రోడ్లు కూడా నిర్మాణం త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి చేతులు మీదుగా రైతులకు విత్తనాలు ఎరువులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపీపీ బలగ రవనమ్మా, జెడ్పీటీసీ మామిడి బాబ్జీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు బి జగన్నాథరావు, మండల వైద్యాధికారులు, గ్రామ సర్పంచ్ పెంట శ్రీదేవి, వైసీపీ సీనియర్ నాయకులు పెంట అప్పారావు, పెంట శ్రీనివాసరావు, వై త్రినాథ, పి రామారావు, మండల సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని ఐటిడిఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు . సోమవారం ఆయన కార్యాలయంలో వచ్చేనెలలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై జిల్లా విద్యాశాఖ , వైద్య ఆరోగ్య శాఖ , గిరిజన సంక్షేమ శాఖ , పోలీస్ , రెవెన్యూ శాఖ విద్యుత్ , ఎపి ఎస్ ఆర్ టిసి , పోస్టల్ అధికారులతో సమన్వయం సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 3 వ తేదీ నుండి 11 వతేదీ వరకు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు . అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షలను విజయవంతం చేయాలన్నారు . ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రథమ సంవత్సరం , మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయన్నారు . పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు . విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయాలని ట్రాన్స్కో అధికారులకు సూచించారు . పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరే విధంగా ఆర్ టి సి బస్సులు నడపాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు . పరీక్షా కేంద్రాలలో తాగునీటి సదుపాయాలు , వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు . పాడేరు డివిజన్ పరిధిలో 9 పరీక్షా కేంద్రాలు , తూర్పుగోదావరి జిల్లాలో 10 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు . ఈ సమావేశంలో ఆర్ ఐ ఓ ఎం . వినోద్ బాబు , జిల్లా విద్యాశాఖాధికారి డా . పి.రమేష్ , తాహశీల్దార్ వి . ప్రకాశరావు , అదనపు జిల్లా వైద్యాధికారి డా . కె . లీలా ప్రసాద్ , ఎటిడబ్ల్యూ ఓ ఎల్ . రజని , ఆర్ టిసి డి ఎం ఆర్ ఎస్.నాయుడు , ప్రిన్సిపాల్ కె . సింహాచలం నాయుడు , పోస్టల్ , పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో జివిఎంసి కార్యాలయానికి చేరుకున్న నగర మేయర్



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** కాలుష్య నియంత్రణలో భాగంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోనికి ఎటువంటి వాహనాలకు అనుమతి లేనందున నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి సోమవారం ఉదయం ఆరిలోవ లోని క్యాంప్ ఆఫీస్ నుండి నడుచుకుంటూ అక్కడకు దగ్గరలో ఉన్న బస్టాప్ కి చేరుకొని బస్సులో ప్రయాణించి జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని "స్పందన" కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కాలుష్య నియంత్రణలో భాగంగా జివిఎంసి ప్రధాన కార్యాలయం లోనికి ప్రతి సోమవారం వాహనాలను అనుమతించడం లేదని, అందుకు ఉద్యోగులు, జివిఎంసి పనులపై వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సామాన్య ప్రజలు మా ప్రయత్నానికి సహకారం అందిస్తున్నారని తెలిపారు. నగరంలో వారంలో ఒకరోజు ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల యాజమాన్యాలు పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ఒక్కరోజు తమ సొంత వాహనాలను విడనాడి ప్రజా రవాణా ద్వారా తమ తమ ఆఫీసులకు వెళ్ళేటట్లు ఆయా సంస్థల యాజమాన్యాలు నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# శిష్టకరణాల బస్సు యాత్ర విజయవంతం చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శిష్టకరణ కులస్థుల స్థితిగతులు తెలుసుకునేందుకు,ఓబీసీ సాధనే లక్ష్యంగా శిష్టకరణా లను సమాయత్తపరిచేందుకు త్వరలో బస్సు యాత్ర నిర్వహించనున్నట్లు శిష్టకరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్. ఎన్. కె మహంతి పిలుపునిచ్చారు.రాష్ట్ర శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ అనూష పట్నాయక్,డైరెక్టర్ లతో సంప్రదించిన మేరకు త్వరలో బస్సు యాత్ర తేదీలు ఖరారు అవుతాయన్నారు.కార్పొరేషన్ ఛైర్పర్సన్, డైరెక్టర్ ల తో పాటు, శిష్టకరణ అఖిల భారత, రాష్ట్ర, జిల్లా, బ్రాంచ్ ల సమన్వయము తో ఈ బస్సు యాత్ర జరుగుతుందన్నారు.అల్లిపురంలోని సంఘం కమ్యూనిటీ హాల్ లో జిల్లా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహంతి మాట్లాడుతూ గ్రూపులకు, విభేదాలకు తావులేకుండా శిష్ట కరణాలంతా ఒకే తాటిపైకి వచ్చి ఓబీసీ సాధించుకునే దిశగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాల వల్లే ఓ బి సి సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. అనంతరం ఆలిండియా సంఘ అధ్యక్షులు కె. వెంకటేశ్వర బెనర్జీ మాట్లాడుతూ ఓబీసీ సాధించుకోవడంలో కార్యాచరణ రూపొందించుకునేందుకు శిష్టకరణ బంధువులందరిని ఉత్తేజపరచి వేగవంతం చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి మంత్రి నరసింహమూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికతోట చంద్రమౌళి, జిల్లా కోశాధికారి డి. హరనాథ్, వివిధ బ్రాంచ్ ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నాడు నేడు ద్వారా అభివృద్ధి పనులు

**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఏ.పి. ఎడ్యుకేషన్ , వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి జగన్ అన్న ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మనబడి నాడు-నేడు కార్యక్రమంలో బాగంగా ప్రభుత్వ పాఠశాల చినగదిలి మండలంలోని పైనాపిల్ కాలనీ లో భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ , స్కూల్ రామలక్ష్మి , కమిటీ చైర్మన్ , వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

Invitation

DESI GHAR

www.desigharshop.com

PRESENTING A **WIDE RANGE** OF PRODUCTS IN HANDLOOM

- Bed Sheets
- Bed Spreads
- Door Curtains
- Hand Gloves
- Table Cloths
- Door Mats
- Aprons
- Towels
- Place-Mats



VENUE AT HOTEL Daspalla Hospitality By Passion

SURYA BAGH, VIZAG

Date: 24-07-2022 to 14-08-2022

Time: 10.30 am to 9.00 pm

Welcome to this Export Quality Collection and Experience the timeless beauty of handlooms

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.